విషయసూచిక.

శ్రీ

ఆంధ్ర సాహిత్యపరిషత్తు

ఆ 1916 సం॥ ది 22-23 ఏప్రిల్ తేదులందు గుంటూరులో ఏ. ఇ. యల్. యం. కళాశాలాభవనమున జరిగిన యైదవ పరిషత్సభావృత్తాంతము.

ఆంధ్రసాహిత్య పరిషత్సభకై పలుతావులనుండి వచ్చుచుండెడు భాషాభిమానులను ఆహ్వానసంఘమువారు పలువురు స్వచ్ఛందసేవకులతో రైలు స్టేషనున కెదురు చని స్వాగతమిచ్చి తోడ్తెచ్చి, యతిథిసత్కారములం గావించిరి. భాషకు విద్యావంతులు విద్యార్థులు నున్నతపాఠశాలయుఁ గళాశాలయు నిలువనీడలై యుండుట యెల్లవారికిఁ దెలిసిన సంగతియె. తదనుగుణముగ గుంటూరుపుర విద్యాధికులు, విద్యార్థులు, టౌను హైస్కూలువారు, ఏ. ఇ. యల్. యమ్. కళాశాలవారు నీ భాషాసభకు నాధారమైరి. టౌను హైస్కూలు సభ్యుల కన్నపూర్ణశాలయైనది. కళాశాలోపరిభాగము సర్తనశాలయైనది. ఆదినములలో నలుతట్లనుండి వచ్చిన సభ్యులచేఁ బురవీథుల సందడి మెండయ్యెను. సభాభవనము క్రిక్కిఱిసినది.

గుంటూరుపుర వాస్తవ్యులు, న్యాయవాదులు, న్యాయాధికారులు, ధర్మాధికారులు నశేషము విచ్చేసిరి. మఱియు నితర స్థలములనుండి—

1. శ్రీరాజా మంత్రిప్రెగడ భుజంగరావు బహద్దరుగారు — అగ్రాసనాధిపతులు (వెల్ల, లక్కవరము, ఎస్టేటుల) జమీందారులు, ఏలూరు.
2. దివాన్ బహదరు, ఆనరెబల్ వి. రామభద్రనాయఁడుగారు—మధుర జిల్లా వడగరై దొడ్డప్పనాయక్కనూరు జమీందారులు.
3. గుమ్ముడూరు వేంకటరంగారావుగారు, ఎం.ఏ., చెన్నపురి.
4. వేదము వేంకటరాయశాస్త్రిగారు, ,,
5. వేమవరపు రామదాసు పంతులుగారు, బి.ఏ., బి.ఎల్., ,,
6. చదలవాడ సుందరరామశాస్త్రిగారు, ,,
7. దండిగుంట సూర్యనారాయణశాస్త్రిగారు, ,,
8. మానవల్లి రామకృష్ణకవిగారు, ఎం.ఏ., ,,

9. పాటిబండ్ల వేంకటరమణయ్యపంతులుగారు, బెజవాడ.
10 చేకుమళ్ల అమృతరావుగారు, బి.ఏ., యల్.టి., బందరు.
11. యస్. టి. వరదాచార్యులుగారు, విజయనగరము.
12 కోరి సుబ్రహ్మణ్యశాస్త్రిగారు, తెనాలి.
13 పేరి కాశీనాథశాస్త్రిగారు, విజయనగరము
14 పురాణపండ మల్లయ్యశాస్త్రిగారు, పిఠాపురము
15 [illegible] గారు, [illegible], బాపట్ల
16 చిలుకూరి నారాయణరావుగారు ఎం.ఏ., శ్రీకాకుళము
17 వనమంచి [illegible]శాస్త్రిగారు, కడప
18 దివాకర్ల తిరుపతి శాస్త్రిగారు, కాకినాడ.
19 [illegible]
20 శిరపురపు వీరభద్ర[illegible]గారు, హైదరాబాదు.

మఱియు అనేకులు ప్రసిద్ధకవులు, పండితులు, భాషాభిమానులు, విద్యార్థులు విచ్చేసియుండిరి.

ఈ 22 వ తేది, మధ్యాహ్నము 12 గంటలకు బ్ర|| శ్రీ|| పండితకాశీకృష్ణాచార్యులవారి సంస్కృతప్రార్థనతో సభ ప్రారంభమైనది. ఆహ్వానసంఘాధ్యక్షులగు మ|| రా|| కొండ వేంకటప్పయ్యపంతులుగారు సభ్యులకు సహజమృదువాక్పూరణతో స్వాగతమిచ్చిరి. దానిలో కవిత్వావశ్యకముగ [illegible] ప్రకటించియున్నారము. మఱి శ్రీరాజా మా|| [illegible] భుజంగరావుబహద్దరువారు సభాపతిగ నెన్నుకొనబడిరి. అనంతరము శ్రీ విజయనగరము రాజావారు, రామనాథపురరాజావారు, ఆనెగొంది రాజావారు, పాలూరు రాజాగారు, కాళహస్తి రాజాగారు, గౌ|| మ|| రావుబహద్దరు రామారాయనింగారు, ఎం.ఏ., సర్ హెరాల్డ్ స్టువర్టుదొరగారు మొదలగు పలువురు మహాశయులు తామీసభకుఁ గార్యాంతరములచే రాఁజాలమైనను యీ సభ నిర్విఘ్నముగ జయప్రదముగ సభ జరుగుఁగాక యని వ్రాసిన యుత్తరములు [illegible] జదువఁబడినవి. అవ్వల సభాసనాధిపతులు ప్రారంభోపన్యాసము గావించిరి. దానిలో నాంధ్రభాషయొక్క ప్రణాళికను గొంచము విమర్శించిరి. భావికాలాభివృద్ధికై కొన్ని మార్గములం జూపిరి. సభవారెల్ల నాయుపన్యాసముం గొనియాడిరి. అనంతరము క్రిందివ్యాసములు క్రమముగఁ జదువఁబడినవి.

1. నన్నయభట్టునకుఁ బూర్వకాలమునందలి తెనుఁగుభాష స్వరూపము
జయంతి రామయ్యపంతులుగారు, బి.ఏ., బి.ఎల్.
2. ఆంధ్రనిఘంటు నిర్మాణపద్ధతి—వేదము వేంకటరాయశాస్త్రిగారు.
3 ఆధునికాంధ్రభాషాకావ్యరచన—[illegible] సుబ్బరాయశాస్త్రి గారు.
4. పింగళి సూరన కవిత్వము—వంగపురము కృష్ణమాచార్యులుగారు, బి.ఏ., ఎల్.టి.
5 నన్నయభట్టప్రయుక్తాంధ్రభాషాలక్షణము—చిలుకూరి నారాయణరావుగారు, ఎం.ఏ.

బ్రహ్మశ్రీ [illegible] శాస్త్రిగారు, వసుచరిత్రములోని పద్యములను వచనములను మనోహరరాగయుక్తముగఁ జదివి [illegible] సంస్కృతసాహిత్యములయందలి [illegible] పరిచయమును సభవారికిఁ జూపి [illegible] నోలలాడించిరి. వీరికుమారుఁడు జగన్నాథముగారు [illegible] యను కృతి నేయుమం[illegible] దంబ్రీగారి[illegible]. ఆంధ్రభోజుఁడనఁ [illegible] మహారాజుగారిపైఁ గొన్నిపద్యములం జదివి [illegible] విద్యావనితచరిత్రము [illegible] దచ్చిరి.

మఱునాఁటియుదయమునఁ గార్యనిర్వాహకసభ [illegible] రాబోవుసంవత్సర కార్యనిర్వహణము సభ్యులచే [illegible] బడినది. ఆ సంవత్సరమునఁ జేయవలసిన పనులు—

రు 2,000—0—0 పోషకులవలన, రు 2,000—0—0 యాజీవసభ్యులు సాధారణసభ్యులవలన, రు 400 పత్రికవలన, రు 5,000 నిఘంటునిర్మాణమునకు విరాళము, 500 గ్రంథప్రకటనమునకు [illegible], 600 పుస్తకవిక్రయమునవలన మొత్తము రు 10,[illegible]00—0—0 వచ్చునని, యుద్యోగుల జీతములక్రింద రు 1,400, పండితుల ప్రయాణవ్యయములు 200, అచ్చుక్రింద [illegible], కాగితములు కలములు మొదలైనవానిక్రింద రు 200, బల్లలు బీరువాలు మొదలైనవానిక్రింద రు 100 పుస్తకభాండాగారముక్రింద 700, సభ్యులను చందాదారులను ప్రోత్సహించి పర్యటనముచేయు నుద్యోగుల జీతములక్రింద [illegible]00, పత్రికక్రింద 1,000, నిఘంటునకు 5,000, భారతపర్వ ప్రకటనమునకు 1,000, ఇతరగ్రంథప్రకటనమునకు [illegible]00 చిల్లర వ్యయములక్రింద 500, (రు 11,750—0—0) వ్యయముచేయవలయునని మదింపు

చేయఁబడినది ఇద్దఱు యావజ్జీవసభ్యులు 33 గురు సాధారణసభ్యులును క్రొత్తగాఁ జేరిరి. మ|| రా|| పానుగంటి రామారాయణింగారు, ఎం.ఏ., నలనామ సంవత్సరమునకు పరిషదధ్యక్షులుగా సభవారిచేఁ గోరుకొనఁబడిరి రా|| బ|| ముట్నూరి ఆదినారాయణయ్యగారు, ఆకొండి వ్యాసమూర్తిశాస్త్రిగారు, శొంఠి భద్రాద్రిరామశాస్త్రిగారు, గురుజాడ వేంకటఅప్పారావుపంతులుగారు స్వర్గస్థులగుటచే నాంధ్రభాషకు లోకమునకుఁ గలిగిన నష్టముఁగూర్చి సభవారి విచారముం దెల్పు నొకతీర్మానము గావింపఁబడినది

మైసూరురాజ్యములో నాంధ్రులెందఱో యుండుటంబట్టియు నాంధ్రమునకును గన్నడమునకు నతిసన్నిహితమున భాషావిషయంబునను సమీపసంబంధముండుటచేతను మైసూరు నూత్నవిశ్వవిద్యాలయమున నాంధ్రమును గూడఁ బఠనీయభాషలలోఁ జేర్పవలయునని మైసూరుప్రభుత్వము వారిని గోరుటకును, ఎం.ఏ. పరీక్షకాంధ్రమును విద్యార్థులను శిక్షించుటకర్హతగలిగినట్లు పరిగణింపఁబడిన కళాశాల లవిశ్వవిద్యాలయమునఁ గొన్నికొనఁబడినను లేకపోయినను ఆ పరీక్షకు వచ్చువిద్యార్థులను బరీక్షించుటకుఁ దగినయేర్పాటులను జేయుటకుఁ జెన్నపురి విశ్వవిద్యాలయసభవారిని గోరుటకును నొకతీర్మానము గావింపఁబడినది.

ఆనాఁడు మధ్యాహ్నము 1 గంటకుఁ బరిషత్సభ మరలఁ బ్రారంభమైనది. అగ్రాసనాధిపతులు వచ్చుటలోఁ గొంతకాలవిలంబమగునున్నగని శంకించి వారు వచ్చువఱకు శ్రీ [illegible] వేంకటరమణయ్యపంతులుగారిని తత్కాలసభాపతిగాఁ గోరుకొనిరి. అప్పుడీవ్యాసములు చదువఁబడినవి

1 ఆముక్తమాల్యదను రచించినది కృష్ణదేవరాయలగునా కాదా?
(శ్రీకోలంగిరి వేంకటకృష్ణరావు బహద్దరుగారు (గంపలగూడెము కుమారరాజాగారు)

2 విద్యాప్రవృత్తి—కట్టమంచి రామలింగారెడ్డిగారు, ఎం.ఏ., (మైసూరు)

3. భాషోత్పత్తి—భాషావర్గములలో నాంధ్రభాష దేనిలోఁ జేరినది.
టి. సుబ్బరాయశాస్త్రిగారు. (బెంగుళూరు)

4. సంస్కృతాంధ్రవ్యాకరణముల పరస్పరసంబంధము.
ఆకొండి వేంకటశాస్త్రిగారు, విజయనగరము.

ఆంధ్రశబ్దశాస్త్రవిశ్వకర్త—మానవల్లి రామకృష్ణకవిగారు, ఎం. ఏ.,

6. బాలవ్యాకరణ సులక్షణసారముల విమర్శనము.

వఝల చినసీతారామస్వామి శాస్త్రిగారు విజయనగరము

7. ఆంధ్రనాటకములు—బలిజేపల్లి లక్ష్మీకాంతకవిగారు. గుంటూరు

గంపలగూడెము కుమారరాజుగారు స్వగృహమున జరిగిన వివాహముల తొందరలో వచ్చుటకు వలనుపడక వారిచారిత్రికాంశముల నవన్యాసము ... వేంకటరమణాచార్యులుగారిచే బంపి చదివించిరి. మ॥ రామలింగారెడ్డిగారు రాలేదు. వారు పంపినవ్యాసము బ్రొ॥ కొత్తపల్లి సూర్యనారాయణగారిచే చదివించిరి.

బ్ర॥ శ్రీ॥ వేదం సుబ్రహ్మణ్యశాస్త్రిగారు, (తెనాలిసంస్కృత కళాశాలోపాధ్యాయులు) బ్ర॥ శ్రీ॥ పేరి కాశీనాథశాస్త్రిగారు, (విజయనగరము పండితులు) మొదలగువారు సంస్కృతాంధ్రములకుగల సంబంధమును గూర్చి ముచ్చటించుచు సభ నాశీర్వదించిరి. బ్ర॥ శ్రీ కాశీకృష్ణాచార్యులుగారు, దివాకర్ల తిరుపతిశాస్త్రిగారు, ...పురపుకవీశ్వరులు, ముదిగొండ నాగవీరేశ్వరశాస్త్రిగారు (సికంద్రాబాదు) శ్రీ కొత్తపల్లి సుందరరామయ్యగారు (ఏలూరు) చిలుకూరి వేంకటాచలశాస్త్రిగారును (హైద్రాబాదు) వారి వ్యాసములను జదివిరి. వ్యవధి చాలక శ్రీ వి. శేషాచార్యులుగారు (బెజవాడ) వ్యాసములం జదువలేరు. పురాణము సూరిశాస్త్రిగారు, ... గారు (బందరు) ఆంధ్రనాటకములంగూర్చి తాము చేయుచున్న యత్నము విషయము ... ముచ్చటించిరి.

కడపట నగ్రాసనాధిపతిగారు ఉపసంహారవాక్యములను పలికిన ... సంగ్రహముగ నుడివిరి. అనంతరము పరిషత్కార్యనిర్వాహకసభాధ్యక్షులగు మ॥ జయంతి రామయ్యపంతులుగారు, శ్రీ రాయ ... యగ్రాసనాధిపత్య మంగీకరించి సభ నలంకరించినందులకు సభాపతులకును, సభ్యులకును వారికి సమస్తసహాయము లొనర్చి యుండిన గుంటూరుపౌరులకును, స్వచ్ఛాసేవకులకును సభ జరుగుటకై భవనము నిచ్చిన ఏ. ఇ. యల్. యమ్. కళాశాలాధికారులకును వందనములు సమర్పించిరి.

ఈసభ రెండుదినముల ప్రారంభము ... అనుకొనినట్లే సర్వ... జరిగినది.

మధురమండలములోని వడగలై గోష్ఠినాయకులగు ... జమీందారులు దివాన్ బహదూరు గా॥ వి. రామభద్రనాయుడుగారు పరిషత్సభను రాబోవువత్సరము మధురకాహ్వానము చేయవలయునని విచ్చేసిరి. మఱియు గడపవారులు

తమపూర్వమున కాహ్వానింపఁబడియున్నని నిశ్చయించుకొని బ్ర॥ శ్రీ॥ జనమంచి శేషాద్రి శర్మగారిని బంపియుండిరి. ఆ ప్రకారముగ నోరుగల్లు వారల యాహ్వానము వచ్చినది. అపుడు సర్వజన సమ్మతముగ రాఁబోవు సభ కడపలోను దాని పైసభ మధురలోను జరుగుటకు నిశ్చయింపఁబడినది.

పలువురు కవీశ్వరులు చదివిన పద్యములును వ్యాసములును బరిషత్పత్రిక యందుఁ గ్రమక్రమముగఁ బ్రకటింపఁబడును.

అనేకపండితుల కీ సభకు వచ్చుటకు (రాకపోకలకు) ప్రయాణవ్యయము లీయఁబడినవి.

స్వాగతోపన్యాసము.

(ఆహ్వానసంఘాధ్యక్షులు చదివినది)

మహాజనులారా!

నేఁడీ మండలమునకు [illegible] దూరదూరమునుండి ప్రయాణములుచేసి యెండయు బడలికయు లెక్కసేయక యీయాంధ్రసాహిత్యపరిషత్పంచమవార్షికోత్సవమును జయప్రదముగ సాగింప నిచ్చగించి [illegible] యాంధ్రభాషాభిమానమును వెల్లడించిన తమ కెల్లరకును [illegible] వందనము లర్పించుచున్నాను. [illegible] పురవాసులు [illegible] సంఘము వారిపక్షమునను వ్రాయుచు, [illegible] భూమియందుండు చేత [illegible] సహజశీతలమైన [illegible] నిగుడు దర్శించి కడలిగట్టున [illegible] వాతపోతములు వేఁడి నుండను పోఁకనీయక మండు [illegible] చల్లఁదనము నమకూర్చు కాకినాడలో నంతకు మున్నేఁ [illegible] సమావేశము [illegible] సంవత్సరములు [illegible] కాల మున్నమును దక్షిణసనగము [illegible] గ్రుంపుల [illegible] మాత్రము ధ్రువప్రాంతముల ననుకరించుచుండ [illegible] ప్రచండకిరణములఁ బ్రసరించుచుండుటచేత దినదినప్రవర్ధమాన మగు నుష్ణ మీదినములలో దుస్సహ మగుచుండ నేఁడు గుంటూరుపురమున [illegible] శ్రమల నపనయింపఁదగిన సౌకర్యముల సమకూర్పఁజాలమికి మమ్ము మన్నింప వేఁడుచున్నారము. ఎట్టిసుఖ

ములు గల్పింపలేకపోయినను నిర్మలగాఢానురాగపూరితం బగుస్వాగతంబున మాత్రము మే మెవ్వరికిని వెనుదీయువారము గామని మనవి చేయుచున్నాను.

ఆంధ్రులపూర్వచారిత్రమున నీ[illegible] బహుప్రసిద్ధిగాంచినదిగా నుండి నేఁటికి నొకింతంత ప్రాముఖ్యమును వహించియే యు[illegible]ముకెల్లరకును విశదమే. అలనాఁటి [illegible] కృష్ణానదీతీరమున [illegible] యమరావతిలో నున్నది. ఈ [illegible] శిల్ప[illegible] దిసమానప్రాజ్ఞతను బ్రకటించు[illegible]వేత్తల చేతఁ బ్రకటింపఁబడిన [illegible] ప్రదర్శింపఁబడి నేఁటికిని [illegible] ఆంధ్రభాషాపోషకుఁడును విజయనగరసామ్రాజ్య చక్రవర్తియు [illegible] ప్రసిద్ధిగాంచిన శ్రీకృష్ణదేవరాయలు [illegible] శ్రీయమరనాథుని దేవాలయమున [illegible] శ్రీకృష్ణదేవరాయలు [illegible] విజయస్తంభ[illegible] స్థాపించి శిలా[illegible] చూడఁదగును. మఱియు నీదొరతనమువారి పరిపాలనలో నీదేశభాగమును జేర్చుటకు మున్ను కొలఁదికాలమునకుఁ బూర్వము దీనికంతకును దేశనాయకుఁడుగ నుండి వాసిరెడ్డి వేంకటాద్రినాయని ప్రతిమ యొక్కటి దేవాలయమున [illegible] గానిపించును.

ఈ యమరావతికి సమీపమున నున్న ధాన్యకటక మనుప్రసిద్ధనామము గల ధరణికోట సుప్రసిద్ధ లగు నాంధ్రరాజులకు రాజధానిగా నుండెను. అందుండియే యాంధ్రరాజులు వింధ్యదక్షిణదేశము నాక్రమించుకొని గొప్పరాజ్యమును స్థాపించిరి. చంద్రగుప్తుని కాలమున నుండి భరతవర్షమును సందర్శింపవచ్చిన మెగాస్తనీసను రాయబారి భరతఖండమున నప్పు డేర్పడియున్న రాజ్యములలో మగధరాజ్యమునకుఁ బిమ్మట నాంధ్రరాజ్యము ద్వితీయ మగుబలిష్ఠరాజ్యముగ వివరించెను. ఆయాంధ్రరాజ్యము నేలుచుండిన రాజులు మౌర్యవంశ మంతరించిన పిమ్మటఁ గొంతకాలమునకు మగధరాజ్యము సహితము వశపఱుచుకొని పాటలీపుత్రమున సామ్రాజ్యమును వహించి రమారమి నన్నూఱుసంవత్సరము లేకచ్ఛత్రముగఁ బరిపాలన మొనర్చిరి.

ఈ మండలమునఁ బశ్చిమభాగ మగు పల్నాడు దేశము కాకతీయరాజులకు సమకాలికు లైన హైహయవంశజు లాక్రమించుకొని రాజ్యము చేసిరి. ఆవంశస్థు

లలోఁ బ్రతాపవంతు లగు బ్రహ్మనాయఁడు బాలనాయఁడు నాయకురాలు మొదలగువారల యుద్ధచర్యలనే పల్నాటివీరుల చరిత్రమునందు మహాకవి శ్రీనాథుఁడు ప్రాగల్భ్యమున వివరించెను.

ఇచ్చటికి [illegible] నాలుగు [illegible]శముల దూరమునఁ గన్పట్టుచు ధరార మణి నీలమణి మేఘులయు [illegible] పర్వతపంక్తిలో [illegible] కొండపైని పెద్ద మొక్క[illegible] చేసి యీ ప్రాంతము మాత్రమే గాక వేఱ దేశమును గూడ [illegible] ప్రభుత్వము చే[illegible] [illegible] చరిత్రము సుప్రసిద్ధమే [illegible] మగు మంగళ [illegible] మహా[illegible] సమగ్రము [illegible] శిలాశాసనము వలన [illegible] గాంచ [illegible] మును, విద్యా [illegible] స్త్రీల [illegible] యగ్రహార మును [illegible] మన దేశ మున [illegible] తెలియవచ్చుచున్నది

మఱియు [illegible] సీమ [illegible] సుప్రసిద్ధు లగుమహాకవు లకుఁ [illegible] కవిబ్రహ్మ యని పేరుగాంచిన తి[illegible] ప్రాశస్త్యము నెల్లూరు[illegible] [illegible] పొదా[illegible] [illegible] [illegible] వారు మొదట నీ [illegible] ; లేక [illegible] నిర్వచనోత్తర రామాయణము [illegible] "నారికి తాడి[illegible] [illegible], మంత్రిభాస్క[illegible] మత్పి[illegible] దలంచి" య[illegible] ప్రస్తుతిం చెను. మఱియు [illegible]—

"మద్దన[illegible] సన్మాన్య[illegible]గోత్రమహితుఁడు భాస్కరమంత్రి తనయుఁ
డన్నమాంబా[illegible]యుఁడు కేతన [illegible] ధనామాత్యవరుల
[illegible] గుంటూ[illegible] కొమ్మ [illegible]దండనాథుఁడు మధురకీర్తి
విస్తరస్ఫూర్తి [illegible]స్తంబసూత్రపవిత్ర శీలుఁడు సాంగవేదవేది"

యని తనతండ్రిగారిని గూడ [illegible] కొమ్మ దండనాథుఁ డని

ఇందువలన సో[illegible] [illegible]
గలిగి ప్రశస్తకవితావిశార[illegible] [illegible]
రమును [illegible] వహించి యు[illegible] [illegible]
[illegible] జన్మించి [illegible]
[illegible] ప్రారంభ[illegible] [illegible]
[illegible]పును

మఱియును [illegible]
లుగాఁ గల కవి[illegible] [illegible]
[illegible]

[illegible]
[illegible]
[illegible]
వంశము [illegible]
[illegible]

[illegible]
[illegible]
[illegible]

[illegible]
మ[illegible] [illegible]
సహకారిగా [illegible]
భాష [illegible]
[illegible]భాషలవలనను [illegible]
[illegible]
భాషవలననే [illegible]
నాగరి[illegible]
[illegible]
[illegible]భించి [illegible]
[illegible] దేశాభ్యుదయమును [illegible]
సంబంధము కలి యుండును [illegible]
దేశాభ్యుదయమునకు సా[illegible] [illegible]

మన మాతృభాష యగునాంధ్రభాష నభివృద్ధిచేయుటకుఁ బలువురు పలువితములఁ బ్రయత్నములు చేయుచున్నారు. వివిధము లగుగ్రంథరచనలకుఁ బూని నవలలు నాటకములును విశేషముగ వ్రాయుచున్నారు. అందుఁ గొన్ని నాటకములును నవలలును బ్రౌఢములై పండితబృందముచేత నాదరింపఁబడుచున్నవి.

కొన్ని నవలలు ప్రాజ్ఞు లగు వంగదేశీయులు రచియించిన నవలలకు భాషాంతరీకరణము లగుటచేతఁ గథాచమత్కృతియు సహజవర్ణనలు మొదలగునవి గలిగి రసవంతములుగను మనోరంజకములుగ నున్నవి. కాని వానియందలి పాత్రల స్వభావౌచిత్యములు మనయాంధ్రసంఘజీవితమును బ్రదర్శింపనేరవు.

మఱి కొన్ని నవలలు పూర్వచరిత్రాంశముల నాధారపఱచుకొని కల్పనలఁ బెంచి వ్రాయఁబడినవిగా నున్నవి. ఇఁకను గొన్ని సాంఘికజీవితాంశముల ననుకరించిన స్వకల్పనలుగా నున్నవి. ఈనవలలో ననేకములు భాషాపరిజ్ఞానమును లోకానుభవమును విశేషముగాఁ గలిగినవారు రచియించినవి గాకపోవుటచేతఁ బ్రౌఢములుగా నుండుటలేదు. ఇట్లే నాటకములు ననేకములు వ్రాయఁబడి ప్రచురింపఁబడుచున్నవి. ఏదియో యొకకథ నాటకముగానో నవలగానో యల్లి రంజక మగు నొకసంస్కృతనామముతోఁ బ్రకటించిన మొదల దానిని గొని చదివెడివార లనేకు లుందురు. ముఖ్యముగాఁ బ్రకృతము నేయింటఁ జూచినను స్త్రీలు నవలలనే చదువుచుందురు. పుస్తకభాండాగారములలో వాడఁబడుచుండు గ్రంథములు విశేషముగా నవలలును నాటకములే. మనవారలలో నింతవఱకును జదువరు లల్పసంఖ్యాకులుగ నుండి యిప్పుడు వారలు హెచ్చుగుట గొంత తృప్తికర మయ్యును నిరంతరము కల్పనాప్రపంచమునందె మనము లగ్నమై యుండుట వలన గట్టిగ నొంటఁబట్టునట్లు చదువవలసిన గ్రంథములు కష్టించి చదువుటకు నొల్లక పయిపయి తేలికపాటి చదువునే యభిలషించుట యభివృద్ధికి భంగపాటొదవించును.

ఇఁకను గావ్యరచనకు నెక్కువపాండిత్యమును భాషాపరిజ్ఞానమును సహజశక్తులును నవసరము లగుటచేత నవి యంతవిశేషముగ రచియింపఁబడుటలేదు. మనదేశమున రచియింపఁబడు కావ్యములు సామాన్యముగఁ బూర్వసంప్రదాయముల ననుకరించియే వ్రాయఁబడుచున్నవి. మహాభారత రామాయణములలో నుండియో పురాణములలో నుండియో యేదేని యొక కథ నెరవు దెచ్చుకొనుట యాచారము,

వర్ణనాదివిషయము లన్ననో ప్రబంధమునకు నియామకములగు "పుర సింధునగర్తు శశి, సరసీవనమధురతిప్రసంగవిరహాముల్, పరిణయతనయోదయ నయ, విరచనయాత్రాదౌత్యవిభువర్ణనముల్" అనుసంశములు ప్రతిప్రబంధ మునం దెచ్చుటనో యొకచోటం జొప్పించుటయు నాచారముగనే యున్నది.

అమేయకవితాసామర్థ్యము కలిగిన తిక్కనాది మహాకవులు నిరుపమాన మగు కల్పనాశక్తివలనను రచనాచాతుర్యమువలనను నాంధ్రభాషావధూటికి నమూల్యభూషల సమకూర్చిరి కాని యాధునికులు కేవలము పూర్వులనే యను కరించుటవలనం గృతులను ప్రౌఢముగను, రసవంతములుగను, మనోరంజకములు గను జేయంజాలరు.

ప్రస్తుతము మన దేశమున విద్యాధికు లిరుతెఱంగులుగా నున్నారు. పూర్వ సంప్రదాయాభిమానులును నూతనాశయులును. ఈనూతనాశయులలోం గొం దఱకు నాంగ్లేయభాషాపరిచయము వలనం గొన్నినూతనభావములు గలవు గాని వానిని బ్రకటించుటకుం దగిన దేశభాషాపరిజ్ఞానము గాని కల్పనాశక్తిగాని లేదు. పూర్వసంప్రదాయపరులకు నూతనభావము లలవడుట కవకాశము లేకున్నది. ఇందువలన నాంధ్రకవిత పొందందగినంత యభివృద్ధి పొందుటలేదు. గ్రంథకర్తలు తాము రచియించు కథాసంవిధానమునందుం బ్రస్తుత పరిస్థితుల గమనించుచు సాంఘికజీవితాంశము లున్నవి యున్నట్లు వర్ణించుచు సాంఘికతత్త్వమును బ్రక టించి సాంఘికసమస్యల సమన్వయముచేసి జనులకు దినచర్యలలోని మాహాత్మ్య మును నిత్యసంభాషణలలోని చిత్రములును వెల్లడించిననే గాని యాగ్రంథముల లోని యుత్కృష్టాశయములు జనులమనంబునందు నాటి వానిని వికసింపంజేయ నేరవు. ఏ గ్రంథపఠనాప్రభావమువలనం గన్నులకుం గనిపించు ప్రతివస్తువును జెవు లకు వినవచ్చు ప్రతిధ్వనియు నింద్రియగోచర మగుప్రతిపదార్థమును వింతయగు నూతనవికాసమును బొంది యుత్తమ మగునూతనసందేశమును బ్రకటించునో యాగ్రంథమే యుత్కృష్టమైనది. ఏపద్యపఠనమువలనం దదంతర్భావానురూప మగురసము మానవుని హృదయాంతరాళము నిండి పొంగి పొరలునో యేకథాశ్ర వణము వలన వినువార లశ్రుబిందువులు, పులకాంకురములు లోనగు సందర్భోచిత చేష్టలం బ్రకటించెదరో యేతత్త్వబోధ యమృతతుల్యమై మనశ్శాంతియు నిశ్చల భక్తియును గలుగంజేయునో యట్టిపద్యములును, గథలును, దత్త్వబోధలును మాత్రమే శాశ్వతములై సంఘజీవమును బవిత్రముగను బలిష్ఠముగను జేయంజా

లును. కావున గ్రంథరచనాతత్పరులు పైనుడివినయంశముల గమనించుట యావశ్యకము. ప్రస్తుతము మనదేశమున విచ్చలవిడిగ రచియింపఁబడుచున్న వివిధ గ్రంథముల సౌష్ఠవమును గుణాగుణములను విమర్శించుటకు మీాబోఁటి పండితులు పూనవలయును సామాన్యజనులు తారతమ్యము లెఱుఁగఁజాలక చేతికిఁ జిక్కిన దానినెల్లఁ జదువఁ గోచ్చుచుఁ గాలమును వృథపుచ్చుదురు.

మఱియు, నాంగ్లేయభాషయందువలె నాంధ్రభాషయందు విమర్శగ్రంథములు లేవు కొందఱు విమర్శన మనిన దోషారోపణయే యనుకొనుదురు. గుణదోషములను రెంటిని బరికించి నిష్పక్షపాతి మగుబుద్ధితోఁ జేయుపరిశీలనయే విమర్శ యనఁబడును. కేవలము వ్యాకరణదోషములు, ఛందోభంగములు, మొదలగునవిమాత్రమే గాక కథాసందర్భములు, సౌష్ఠవము, పాత్రలచారిత్రల విశేషములు, గథాఫలితార్థము, గాంచిగసందర్భములు, నన్యకవులతోడి తారతమ్యములును లోనగు వివిధాంశములఁ బరిశీలించినఁనే గాని పూర్ణ మగువిమర్శ కానేరదు ప్రత్యేకముగ విమర్శవిధానమును దాని తత్త్వమును దెలుపుట కాంగ్లేయ భాషయందు దగ్గ్రంథములు వ్రాయఁబడి యున్నవి

విమర్శలవలన గ్రంథకర్తలు విమర్శగ్రంథములను వ్రాయుటలో నుత్తమమార్గముల నవలంబింతురు చదువరులు మంచిచెడ్డగ్రంథముల గుణాగుణములఁ జక్కఁగఁ దెలిసికొనఁగలుగుదురు దేశమున సాధ్యమైనంతవఱకు నుత్తమగ్రంథములే బయలుపడుచుండును. గ్రంథరచనావిధాన ముత్తమపథమున నడచును. దేశమునఁ బాండిత్యమును బ్రబలును

కావున నాంధ్రసాహిత్యపరిషత్తువారు దేశమునఁ బ్రకటితము లగుగ్రంథములఁ జక్కఁగ విమర్శించుటయే గాక యున్నతము లగువిమర్శవిధానములను దెలుపు గ్రంథము నొకదానిని రచియింపఁ బ్రయత్నించెదరు గాక!

గుంటూరులోఁ, బరిషత్సభలోఁ బలువురు కవులుచదివిన పద్యములు.

౧. కాశీ కృష్ణాచార్యులుగారు, శతావధాని.

శ్లో॥ శ్రీలలనాకరనీరజ సేవితపాదాంబుజో జగన్నాథః ।
ఆంధ్రపదాద్యాం సతతం పాయాం త్సాహిత్యపరిషదం శ్రీశః॥ ౧

సీ. ప్రబలబాలారిష్టరాశి వారాశియా మద్రాసునందు జన్మంబునొంది
శీతమందానిలోద్ధూతగోదావీచికాలిడోలికల నూయేల లూఁగి

రామకోపాగ్నినిర్దగ్ధలోచనుఁ డైన కాకాసురునియూరఁ బ్రోఁకులాడి
సతతజీవనదప్రచారదూరంబైన బల్లారిపురిలోఁ బాదమూని

గీ. కడపరానన్నికష్టము ల్గడచి తుదకు, నిక్క మగుతిక్క నార్యుల యుక్తి కిపుడు
వచ్చి చేరితి వైదవ వత్సరమున, బహుగుణకదంబ సాహిత్యపరిషదంబ ౨

సీ. రాజాధిరాట్కరగ్రాహి వైతివిగదా యలమినాంధ్రధాత్రి నేలుమింక
బహుళార్థకోశసంపన్న వైతివిగదా బ్రహ్మాకు ... ప్రబలుమింక
కవిరాజమండలాక్రాంత వైతివిగదా విమలకీర్తి ... వెలయుమింక
నిజదేశసంచారనిరత వైతివిగదా పరభూములకు ... బోకుమింక

గీ. బళిర ; మైదేండ్లప్రాయంపు బాలవయ్యుఁ, బ్రౌఢి మించితిగాన నావంతయేని
నీకుఁ గల్గమభీతి నేలోకమునను, బహుగుణకదంబ సాహిత్యపరిషదంబ 3

ఉ. లాగెను శంకరయ్య భవదంకస్థితు నొక్కఁడు శృంగభంగముల్
బాగుగఁ జేసె నీకొకయపాయముఁ గోటిక వచ్చి ...
వాఁగె నొకండు నీవడఁగె ... భాగ్యముఁ ... డం
బాగనఁబోకు మింకనలువంటి సుపుత్రుల నాంధ్ర గారతే ౪

శా. తల్లీ యీనషమం గువాదదవదగ్ధగాత్రయై యెట్టులో
త్వల్లావణ్యలతాళి యుప్పరిష ద్వాత్సల్యపీయూషవ
త్సోల్లాసంబున నెండియు న్బ్రతికెఁ గోరంతో ... క్షిప్తలినెల్లఁగా
నల్ల న్దాగెను బూలఁ గాయల సమందానందసంధాయియై ౫

సీ. రాలెఁగా నాదుగారామెల్ల నప్పుఁగి ... యరణ్యముం దాఁగ
మాసెఁగా నానడుమంత్రపుసిరి శంభుదాసుఁడీశ్వరుసకేతనముఁ జేరఁ
గదలెఁగా నామసంపదలెల్ల మాపెంపుటయ్య తిక్కనగ్రంథ మంతమొందఁ
బాసెఁగా నాభోగభాగ్యసంతతి రాజరాజభూనేత స్వారాజ్యమేల

గీ. ననుచువగఁ జెందవలదుమాయమ్మనిన్ను, నఖిలసుఖములఁ బెంచఁగలట్టియాంధ్ర
సాహితీపరిషత్తు సాక్షాత్కరించె, సరసగుణవల్లియాంధ్ర భాషామతల్లి. ౬

క. అగ్రాసనాధిపతి కవ్యగ్రతమాసభను జూడవచ్చినకవిరా
జాగ్రేసరులకు సభకు నుదగ్రతరక్షేమ మగుత మనవరతంబున్. ౭

సీ. ప్రథమాబ్దమునఁ జెన్నపత్తనంబందు సంబారు చేరినపప్పుచేరు ద్రావి
పిదపరాజనరేంద్ర పృథ్వీశనగరిలోఁ బనసకాయలకూరలనుభుజించి

మూఁడవవత్సరంబున నబ్ధిదరినున్న కాకినాడనునావకాయ నంజి
అంతనాల్గవయేట నతిశీతలములైన బళ్లారికర్బూజపండ్లు మెక్కి

గీ. దోసమెఱుఁగనిమానక్క దోసకాయ, గుఱిచితిటమాపడమటింటి కడపదాఁటి
మధురభక్ష్యములభుజింప బుధులతోడఁ, బయనమైపొమ్మ సాహిత్యపరిషదమ్మ.

శ్లో॥ జయతుజయతుభూపః జార్జిరస్పృష్టపాపః
జయతుజయతుమేరీ జార్జిరాజార్ధనారీ
జయతుజయతుశిల్పీ సర్వసౌభాగ్యవల్లీ
జయతుజయతు భూషాభూషితాంధ్రాఖ్యభాషా.

౨. చిప్రకుల వేంకటాచలశాస్త్రిగారు, సికిందరాబాదు.

సీ. కనుదోయిఁ గవురాక ఘనతమఃపటలంబు గచ్చుపిచ్చుగఁజేయుకాంతిరాశి
నాలుకతోడ పిన్నాణంబుగా రుచిం దెలియఁగారాని మాధ్వీరసంబు
దూరంబుగానుండి ఘోరంబుగా మేనఁ బులకాంకురంబులం గొలుపుమేటి
యమరలోకంబునం దధివసింపక వాంఛితార్థంబు లిచ్చుకల్పాగమంబు
నైనసారస్వతము మనయాంధ్రసాహి, త్యపరిషదంతరంబున దినదినంబు
శారదాపాంగభంగీప్రసారగరిమ,చేత నత్యంత మభివృద్ధిఁ జెందుఁ గాత. 1

శా. శ్రీరామాదరణంబుగల్గి మహితోర్వీనాథసంబంధవి
స్తారంబుం గని భోగభాగ్యములచేతన్ మించి లోకోపకా
రారంభంబున నుంచు నోపరిషదంబా! పత్రికాపుత్రికా
వారంబుం బ్రతిమాసమున్ విడువకే పంపింపు మాంధ్రాళికిన్. 2

శా. మాటల్ పెక్కులిఁకేల? యాంధ్రపరిషన్మాతా! హతగ్రామ్యవా
దాటోపోజ్జ్వలు లొక్కరిద్ద రెవరో దక్కన్ సమస్తాంధ్రులుం
గౌటిల్యం బిసుమంతయేని మదిలోఁ గైకోనిప్రేమంబునన్
నీటన్ ముంచినఁ బాలముంచినను నిన్నే నమ్మి యున్నా రహో. 3

ఉ. అక్కట గ్రామ్యవాద మదు గంటెఁ గదా యని మానసంబునం
బొక్కఁ ఫలంబు లేక మెలపుం గని "యెక్కడ దిక్కు లేనివా
నక్కమగండె ది" క్కనినయట్లు క్రమంబుగ గ్రామ్యులెల్ల నీ
చక్కటి కేగుదెంతు రని స్వాంతమునం బొడకట్టుచుండెడిన్. 4

చం. మన నయిజామునంగలయమాయికసోదరు లాంధ్రు లించుకై
నను జదువుం గడింపక ; యనవ్రమముగా వసియించి గుహ్యాగో
పనమున దంశవారణముపట్టున శక్యముగాని వేఁపిళ్లఁ
కను బురణించుజీవితముఁ గాంచి వసింతురు నుండి రక్కటా. 5

తే.గీ. కూపకూర్మంబులట్లు లేగొడవయేని, దెలియకుండిన నైజాముదేశజులను
ఆంధ్రసాహిత్యగోష్ఠినీవనయమొక్క కంటఁగని ప్రోత్సయుండుమక్క కమూని.

సీ. ఏసంస్కృతంబులో నెన గాక గోస్తని వసించుచుండు వాఁడు నూపె
నేసంస్కృతంబులో నెన గాక పూఁదేనె పట్లుచేమలలోనఁ జేరి యుండె
నేసంస్కృతంబులో నెన గాక కుంకుమ యాయయంబుఁ బాషాణాలను వహించె
నేసంస్కృతంబులో నెన గాక యామృతంబు భూరిభీతిని దివంబునకుఁ జేరె
నట్టిసంస్కృతమును సైతి మాంధ్రభాష, కధికవృద్ధిని గోరెడియాంధ్రపరిష
దంతరస్థితసభ్యు లత్యంతశ్రద్ధ, నీడ వృద్ధినిఁ జేయంగఁ జూడవలయు. 7

సీ. సకలాంగకములందు రకముగాఁ గ్రాసేసి కోమలాంగికి మురుగుఁ గోసినట్లు
లోకోత్తమంబైన యాకార మొనరించి ప్రాణప్రతిష్ఠనంబు సల్పినట్లు
రసన కింపైన వార్తాకశాకంబునం దిరుగఁబోఁతను చేయ నలచినట్లు
అతిచిత్ర వస్త్రాలంకృతి మైనశయ్యాగృహాంతరంబున దీప మమరనట్లు
అన్నిలక్షణములు గల్గినట్టివాని, లోకయిదృష్టంబుమాత్రమే యుండనట్లు
అమరభాషితసాహాయ్య మమరకున్న, నాంధ్రభాషాప్రబంధంబు లలరుకుట్లు.

చం. జననుత మైన యాంధ్రపరిషత్తున నిత్తఱి నుత్తమోత్తముల్
ధనదులు ధర్మరాజులు నదభ్రకవుల్ గురులుం గలారిధుల్
దనరి యనేకు ; లంచితసుధర్మను సైతి మధఃకరించి రీ
ఘనతరమైనసత్సభ కఖండసుఖమ్ము లభించుఁ గావుతన్. 9

3. ముదిగొండ నాగవీరేశ్వరశాస్త్రిగారు, సికందరాబాదు.

శా. శ్రీమద్భారతకర్తలున్ వలఁతి యాశ్రీనాథుఁడున్ గృష్ణరా
డ్భూమీశాసనభావిభూషణకవుల్ బుట్టించి పోషించి యు
ద్దామాలంకృతఁ జేసి సాకఁగఁ గలాదార్ఢ్యంబునుం గాంచి యెం
తేమోదంబు సుధీంద్రపాళి కిడు నాంధ్రీ నీకు దీర్ఘాయు వౌ.

సీ. అలపులనడపుటీయనలఁ జెల్వగు తేనెలను జిమ్ము ద్రాక్షాఫలంబుకన్న
బడలికఁ దీరిచి కడుపు నిండించు వలఁతి చక్రకేళీఫలంబుకన్న
వేపుమీఱిన సైత్యతాప మార్పఁగఁ జాలి నెగడెడు జంటి తేనియలకన్న
వగఁ బోకడచి సౌఖ్యవారిధిఁ దేల్చెడు ప్రియురాలిపల్కు తేనియలకన్న
తే. గీ. మిన్న యగు తీయచవులను మేల్మి యెసఁగు
రసములకు నాకరంబయి రాణ గాంచు
పండితేంద్రులఁ దనుపు సౌభాగ్యమూర్తి
యాంధ్రవిద్యాపురంధ్రి నీకగు శుభములు. 2

మ. సరసుల్ సాంస్కృతికాంధ్రభూషణసుకలాసారస్యసంవేగులు
ధారచాతుర్యధురీణబుద్ధిగనిస్తుల్యాఖ్యగోదండనోల్లుల్
బరమాంచత్పదవీవశేష్యలగు నీభవ్యుల్ నిరుం బెంపఁగా
గర మేపొందిన యాంధ్రసాహితిసభా కల్యాణముం గాంచుమా 3

సీ. ఆంగ్లేయభాషామహార్ణవసారంబుఁ గాంచి మించినయట్టి గణ్యమూర్తి
అమరవాణీసంభృతాస్వాదసారంబుఁ ద్రాగి క్రాఁగినయట్టి ధన్యమూర్తి
ఆంధ్రకళారహస్యంపుసర్వస్వంబుఁ జూపఁగా నున్నట్టి గంభీరమూర్తి
గుణదోషవిభజనకోవిదత్వంబున నాత్రేయునట్టియ ఘనమూర్తి
ఘనపదవు లురుబహుమానాధికారములును, బ్రహ్మలయనురక్తిఁ బడసినభవ్యమూర్తి
రమ్యకీర్తి వర జయంతిరామయ్యపంతులు, కారణం బగుట ఒకపట్టు కలిమిఁ గనదె 4

సీ. ప్రాణక్రమములనోటఁ బడు తాటియాకుల కబ్బముల ముద్రింపఁగా వలయుఁజుండు
భ్రష్టంబులై పలుపాఠముల్ దగుకావ్యముల సంస్కరింపఁగా వలయుఁజుండు
భాషాంతరములందుఁ బరఁగిన శాస్త్రములఁ దెలుఁగునఁ దీర్పఁగా వలయుఁజుండు
కవులతాత్పర్య మొకఁడుగామి వానిఁ బలుకు వ్యాకృతి వ్రాయవలయుఁజుండు
అనుదినము వేనవేలుగా నవని వెడలు, చుక్కపొత్తంబు లందున నున్నదోష
ములగుణముల విమర్శింప వలయుఁజుండు, ఆంధ్రసాహిత్యపరిషన్మహాసభ్యులార!

సీ. తాటియాకులవ్రాఁతతల్లడంబడఁగించి యింపుమై నచ్చు దెప్పించినావు
అలపురాణములలోపల విన్న వైద్యుత దీపముల్ ప్రజలకుఁ జూపినావు
దేశయాత్రలయందు దధీరతచనఁ బరుగిడు పొగబండ్ల నెక్కించినావు
యావనాళాశనాయాసితులకుఁ గూడ బియ్యపుటన్న మిప్పించినావు
క్రొత్తక్రొత్తలఁ గెన్నియో కూర్చినావు, చల్లఁగా నుండుమమ్మ! యాచంద్రతార
కముగ నాంగ్లేయరాచచెలికంబ! గాంచు, మనఘుజార్జినృపాలయాహావజయంబు.

మ. మరుజాలిం గుఱిదప్పి శూర్పణఖ పల్లాటిల్లి నిర్లజ్జయై
గతిక న్నీటగు నేటియుద్దరుఁ గుం గాంచి నాఁ బెయ్యనై
ఖరి నీ యుద్ధతసద్దుల్ బ్రమఁ రాక్షాపోక గావించె వే
సరి పీఠాపత్తి కొన్న నగ్రజకు కన్యల్ గృహాశాపి యై. 39

మ వనితా రీవెలి జాలిముక్కు గలుగ నచ్చించి తొంగా యప
న్ననువంశాగ్రగణీకురా క్షితిప్పఁ . సుకాము గోధసాంకల్పశూ
ర్పణఖాశ్వాసనమీనఘోర ఖలకుర్ బలగొట నాటెంచ న
య్యనిమేషాంతకురాలు రాజులకో గ్రారావనాక్రంది నై. 40

ఉ. రక్కసిజోదు లంద ఱేఁగి రాఘవు కాక విహస్తు గాని
ముక్కడజంతకుం డనఁ మోడివిటుండ గాట లయం
దొక్కఁ డొ లేక రెక్కఁ డగ యూహ కుర్ నగఁ జేటకో బ
న్నొక్క లపుంబిసాని ఖగమునిగ కిం జని చిచ్చి చిచ్చిరేఁ. 41

ఉ. విగ్రత నీకుఁ దచ్చి పినేకమ గాయ్యనఁ దన్వలెం యతం
డుగ్రతగీయసాయి తకుచ్ఛవులం దొకఁ డై నేను యు
వ్యగ్రత గుత్తె మ్మని నిజావర దతి రామలక్ష్మ
దగ్రత కాగ్రహించి ఖరుఁ దాహవస న్నహనార్థ మై. 42

చ. వెలువడి క్రోవకు భగిని వేగ నాఁ బదునాల్గువేలకో
దులు పదునాల్గుచేరువలకో మునుకో నని కేఁగు దేఱఁ ద
త్కలకల మాలకించి సతిఁ గావ సహోదరుఁ బంచి సింగిణీ
విలు గుణయుక్తి మ్రోవ రఘువీరుఁ డెదుర్కొనె యాతుధానులన్. 43

వ. ఇ ట్లెదుర్కొని జనోదర్క గోచరేతరామోఘశరలాఘవుం డగు రాఘవుండు
మండలీకృతసముద్దండకోదండపిండితప్రచండకాండపారంపరి నిలింపులకు సొం
పు సంపాదింప, నావిలం బగు రక్షోబలంబు తత్క్షణంబ హైమనదినంబు కై
వడి ననవాప్తపుండరీకం బై రాశిచక్రంబువైఖరి నవిభిన్నకేతుపాలం బై, యం
బుజేక్షణావక్షోరుహంబులీల నాలక్ష్యమాణ పత్రభంగం బై, ధారాధరసమ
యరంగత్తరంగిణి కైవంగునఁ బరివహదనేలకీలాలజాలం బై,యనార్యగోష్ఠి
పోలిక ననేకప్రకారహతకవచస్ఫురణం బై, శారదావసరవాసరంబుసరణి వి
కలితాపఘనసంకులం బై, చాంద్రమసబాల్యచరితంబురీతి సంభృతగుహూత్త-

మూంగనాశం బై, పాండవబలంబు రేఖ ధర్మరాజాధీనదేహం బై, పరశురామాపదానంబుభాతిఁ బాతితసహోమకుంభినీధవకులం బై, పౌలస్త్యనగరంబులాగునఁ బలాశనప్రతిష్ఠాసమంచితశివాలయం బై, యంబురుహబంధుబింబంబుడంబున ననంతాభిపతదురుతరకరసహస్రం బై, దినావసానంబుచందంబున వియోగభాజనరథాంగయుగశతాంగసంఘం బై, హరయదుప్రవరసమరంబు వీఁక నప్రాణితత్రిశీర్షం బై, నిర్మలాంతరంగశీలంబుపగిది నిర్ధూతదూషణం బై, యద్వైతతత్త్వంబుఠీవి నాత్మావశేషం బై, నశింప రోషించి దోషాచరసమాజశేఖరుం డగు ఖరుం డపరిసహ్యము విపశ్చిజ్జనంబునకు నైన నిశ్చయింపం గూడని జయాపజయఖేలనంబు గోరఁ జూపఁజొ కసనుసాధీయమానంబు లగు విశిఖసంధానమోక్షణంబుల నంతరిక్షచరనిరీక్షణాద్భుతవితరణవిచక్షణం బగు రణం బిరువురకుం బ్రవర్తిల్లు నెడ మార్తాండకులతిలకుచాపంబు నయ్యసురలోపంబు గావింపఁ గోపయావకితముఖసరోజుం డై దశరథతనూజుండు కుంభసంభవుఁ డొసంగిన శరాసనంబు మోపెట్టి బెట్టిదంపు బాణంబు దండకావనతపోధనతనుత్రాణనిర్మాణపారీణంబుగాఁ బ్రయోగించె నంతట. 44

క. ఆఖరునిశిరము రవికుల, శేఖరునిశరంబు దునుమ సతలేఖసదీ
మాఖరి యగు జటిలాశ్రీ, శైత్యకరిఁ గౌనె మురిదె మంథర రఘుస్వామిన్. 45

మ. మునుము మ్మంథర కైక యు ద్వరియుగంబున్ సూనృతాపాయభీ
తన్నృపాలోక్తియు వానకీరమణకాంతారప్రచారం బుం
జను పేర్మిన్ దశకంఠహీనతకు నోఁచంజాలు త్రైలోక్యభా
గ్యనికాయంబు రహింప నావని మునుల్ సాంద్రదు లై రందఱున్. 46

మ. ఖరనక్తంచరుఁ గీటణంచి యుటజాగ్రక్షోణి వి ల్లెక్కు డిం
చి రజోధూసరజాటజూటరుచిరశ్రీ మించు నైక్ష్వాకు శే
ఖరు వక్షోజభరానురూపతమరఃకాఠిన్య యై కౌఁగిలిం
చి రణశ్రాంతి హరించె సీత యధికస్నేహాదరాన్వీత యై. 47

క. సౌమిత్రియు రాముజయ, క్షేమం దా గెండువేలజిహ్వలుగలవాఁ
డై మెచ్చె మువ్వురున్ సుఖు, లై మునుపటికరణి నుండి రాసమయమునన్.

మ. అజహన్మత్సరవృత్తి చిత్తమెగపోయం జేటబల్గోటిజం
జ తనస్థానమురీతి లంక నజనస్థానంబు గావింపఁ బా

కజితుం గీలి జముం బలాదు వరుణుఁ గావ్పుఁ ధనేశుఁ భవు
న్భుజకండూతిఁ దృణీకరించుదశకంఠుం జేరి యానమ్రమై. 49

చ. వినుము జగత్త్రయీభయదవిక్రమ నే నటుమొన్న దండకా
వనికి వినోదకేళిఁ జని వర్తిలుచో భవదీయధాటికో
య్యన మునివృత్తిఁ జెందినజయంతవసంతులో పుష్పవంతులో
యనఁదగు శౌర్యవంతులు మదక్షులపాల్పడి రిద్ద ఱత్తఱిన్. 50

చ. చరగతిఁ జిత్రపుత్రికకుఁ జాలెడునెన్నడ దోఁపఁ దావిలె
క్కరిది గదా కడానిలత కన్నతిఁ దల్కెడుమేనితళ్కు, తో
ల్కరికరిమించు మించు లిడఁ గంతునొయారపుఁ జికిలీటారినై
ఖరి నొకహలాంతకారి మెలఁగన్ గనుఁగొంటిఁ దదంతికంబునన్. 51

సీ. అదిపూనువేణిసోయగముఁ జెందదు కదా పన్నగీమణు లెంద ఱున్న నేమి
యదివహించునెలుంగు హవణింప లేదు గా! కిన్నరీతతి దావుకొన్న నేమి
యదిచెందుపొక్కిలిహరువు చేకూడు గా యప్సరోనికర మెంతైన నేమి
యదిగాంచుపిఱుఁదుసంపదకు గోచరు గదా యుర్విబోటులు పెక్కురున్న నేమి

గీ. యది గదా యింతి యటువంటియలఁతివింటి
దంటమదహస్తి నెద హత్తి యుంటి వేని
గంటి వన వచ్చు వెలిదమ్మికంటివలఁతి
కలికిగావించుకలిమి రాక్షసకులేంద్ర! 52

ఉ. రాముఁడు లక్ష్మణుం డనెడురాచకొమాళ్లఁట వారు వారిలో
రాముఁడు పెద్దవాఁ డఁట! యరాళకచామణి సీతపేరియ
క్కోమలి యమ్మహామహునకున్ జవరా లఁట దానిమేనితీ
రామరవారకామినుల కైన నధీశతఁ గోరఁ జేయదే? 53

క. నీ కాయొసపరి దగు నని, కైకోఁ జని విగ్రనైతి ఖరుఁ డంత మదీ
యాకృతిఁ గని బలాన్వితుఁ, డై కదలి తదీయవిశిఖహతిఁ బడె ననుదుల్. 54

మ. దశకంఠుం డనునాసికోష్ఠ లటు లొందం జెల్లెలిం గొన్నదు
ర్దశ భావించి ఖరాదితాదృశజనస్థానోగ్రరక్షశ్చతు
ర్దశసంఖ్యాకసహస్రహంత్రి యగు సీతానేతచాపప్రతా
పశిఖజ్వాలిక నాలకించి ఘనకోపవ్యాపృతస్వాంతుఁ డై. 55

ఉ. వింటి నపూర్వ ముర్వి నొకపింటినరుండె జయించువాఁడు ము
క్కంటివిమలం బెమల్చినమగంటిమిజో దినుతాంశ మింక నా
పంటవలంతినోముగుమిపంట వహిన్ రహిమించువానివా
ల్గంటి వడిన్ హరించి సొంగంటివజీనుల క్రొ ఖ్లడంచెదన్. 56

గీ. మతకరిమెకంబు చేకొని మరులువట్టి, ధరణిఁ బో నోమిన త్రిశంకుతనయకులము
వాఁడగుట నీకె నాచేత నేఁడురాముఁ, డింతిఁగోల్పోవ మారీచుమృగమొనర్తు.

క. అని మారీచునికడకుం, జని దశకంధరుఁడు తనవిచారము దెలుపన్
విని యతఁడీమర్మతి కీ, తని కేమిటికొ వలె ననుచుఁ దహతహఁ బలికెన్. 58

శా. నీబోధం బిపు డెందుఁ బోయె సకటా! నిశ్శంకలంకాపుర
ప్రాబల్యంబుఁ బోకాల్పఁ జూచెదవు ధర్మంబా గిఘూత్తంసభా
ర్యాబందీకరణంబు శూర్పణఖయూహాపోహ లాలించురా?
“స్త్రీబుద్ధిః ప్రలయాంతికా” యనుట నీచిత్తంబునం దోఁపదా! 59

క. మారీ నయినాఁడ రాముని, చే నొకచేష్టను మేసి చిత్తంబున కు
ద్యానారామపదం బవ, నానవిరామాహ్వయంబు జగి కగు ననినన్. 60

ఉ. కన్నుంగ్రేవలఁ గెంపు దోఁప సదిరా కాత్రోష్టివై నేను సె
ప్పన్ని విప్పని కొప్పనోమి యిది నీపాండిత్య మా? చాలు సం
చుస్సైన్యఘుర్యము పుట్ట నాడుటయు నోప్పే వాఁడు నిమ్మార్ఖుఁ డిం
క న్నాబుద్ధులఁ జక్కఁగాఁ డనుచుఁ దత్కార్యానుకూలాత్ముఁ డై. 61

ఉ. భానుకులీనుదేశఁ గొఱపట్ట పశానుఁ బెంచ బ్రహ్మత
త్వాన్వీణసమీరు సౌరిపురయాత్రికమన్పు పైఁడిబోసనే
మ్మేనిరుటంపు లేటితలమిన్నపతాణి యనంగఁ దాటకా
సూనుఁడు దండకావనము సొచ్చె హిరణ్మయపుంగురంగమై. 62

క. ఇటువలె నేతెంచి కుఱం, గట మొలఁగెడు పైఁడిమెకముఁ గని దానిం దె
చ్చుట కవనిజ వేఁడన్ ధూ, ర్జటి యజ్ఞమృగంబువెంట జరిగెడుకరణిన్. 63

ఉ! వింట న్నారి ఘటించి రాముఁ డసుర న్వెన్నంట బల్ సుట్టుపుం
గంటుంగొంటుపతాణ రాపుతుఁడు మున్ గాధేయుజన్నంబునన్
గంటిం జెందక పాఱిచన్నబడు గిన్నా ళ్లెచ్చటం డాఁగెనో
కంటింగంటి నటంచుఁ బోశము కరగ్రాహ్యంబు గావింపఁగన్. 64

మ. మనువంశ్యుం బెనుమాయదారిమెకమై మారీచనీచుండు కా
నను దవ్వొట్లలయించికొంచుఁ జని యంతం దత్కులంబాహతిం
దనకార్తస్వరశంబరాకృతి చనన్ వ్రాలెన్ "హా సో౽స్మీతి" నా
గ్గనకార్తస్వర మిర్వపట్టి యధిపోక్తం బంపెఁ గంపింపఁగన్. 65

ఉ. కంపముఁ జెంది సీత యనుకంప వహింపవు కంటకుం దడి
న్నింపవు లక్ష్మణా యతఁడు నిన్నదె చీరెడు నన్న యల్లనై
లింపకుమారి మాయకుఁ జలింపకు రామునకా భయం బనం
దెంపరియై దురుక్తు లవనీజ వచింపఁగ నాతఁ డార్తుఁడై. 66

మ. అకటా! నిన్ను సుమిత్ర గాఁ దలఁప హేయంబుం దురుక్తంబు నా
లికెతూపుం జెవిగాఁడ నాడితివి తల్లిం బట్టుమాహింపుచున్
తకుఁడే లక్ష్మణుఁ డేమి చేయ వశమా దైవేచ్ఛ నిన్నే సమా
ధ్యకై దై వచ్చియుఁ గైకఁ బోలి పడఁ బాలైనాఁడ వేఁ డవ్వగన్. 67

క. విపరీతకాల మింతే, యిపు డెవ్వరి నొవ్వఁ బల్క నేనిఁక నీవే
యపవాద మగుట నిజ మని, తపియించి సుమిత్రిపట్టి తరలఁగఁ బంతెన్. 68

సీ. మితిమీఱి వెలిఁ గ్రమ్ము మనోరాగంబుసరణి నటగు ధాతుశాటులతోడ
కామాంధతకు నూతగాఁ గొన్నయట్టిచందము దెప్పు వేఁటదండంబుతోడ
తెలదిమ్ము కామవార్తలఁ గ్రమ్మ నిడినపట్టునఁ దోఁచు గోపిచందనముతోడ
బలిమిచేఁ జేపట్టు బ్రహ్మాండభాండంబువలెఁ జెలంగు కమండలువుతోడ
గీ. సహమికనుబోలె "సమ్యో౽హం శివో౽హం"
మనుపలుకులతోడ నిజతుంగఘనశతాంగ
ముహుపదవి మాటి మున్నీటినడిమివిట
నట్టురాకాసి దొరకుసన్యాసి యగుచు. 69

చ. దళినిలయం బరాఘవయుతం బగుటం గని సీత సత్కృతుల్
సలిపెడుటాపు మాని సహజం బగు నెప్పటిమేనిఁ బూని యా
నళినముఖిన్ హరించె విజనం బగుకోవెలఁ జొచ్చి జాగిలం
బలరుసరంబు నామిషదురాశ నవింగొనిపోవు కైవడిన్. 70

ఉ. ఈకరణిన్ హరించి యతఁ డేగెడుచో హరిదబ్జమాల్యద
వ్యాకులదృష్టిచాకచకి నశ్రువు లాఁగికొనంగ హా! జయ

శ్రీకమనీయ! హారఘువరేణ్య! త్రిలోకశరణ్య! నాయెడ
న్నీకుఁబరాకు సేయఁ దగునే యని యాపికవాణి కూయుడన్. 71

లయగ్రాహి. ఆమెలుఁగుచేఁ బలుఁగురాయనికి జోడగు
జటాయు వమరాలి పగదాయకు మొనై యో
రీ యెచటికిం జుణిఁగి పోయెదు పలాదపశిదాయని
గకున్నఖముఖాయుధసహాయుం
డై యనికిఁదాఁకొని తదీయమగు తేరయుగమై
యహారిసారథికమై యపరథాంగం
బై యిలఁబడంగెడపి యాయసురనాయకుని
కాయమునఁ గొన్ని యసిగాయములు చేసెన్. 72

గీ. నిశితనఖభిన్నదశముఖత్రిశిఖవిశిఖ
పాశకుంతము నగుచును నాశకుంత
మాతనికృపాణిఁ గనెఁ బక్షపాతి మమర
పదమొసఁగుభూమిసుతపక్షపాత మమర. 73

సీ. సుగ్రీవసాత్కృతోదగ్రసంక్తిగ్రీవ బహుగోత్రప్రతాపసంగ్రహ మనంగ
వాలిరాజ్యప్రాజ్యవైభవాతిశయాచితోత్పాతహేతుభూతోల్క యనఁగ
మనువంశ్యమైత్రీకృతినిమిత్తపుత్త్రాభిపతదుగ్రభానుబింబం బనంగఁ
నంగదయావరాజ్యరమావినోదోచితాసాదివై యన్నదాబ్జ మనఁగ
గీ. నంత వ్రాలె మతంగాద్రి హాకులచెంత, నిశిచరేంద్రరథాంతరనీయమాన
జనకతనయోత్తరాసంగికనకపటని, బద్ధపీఠీస్తమణిమయాభరణసమితి. 74

ఉ. ఏతరిదైత్యుఁ డాలిఙమహీతనయాకృతభూషణావళీ
పాతము నైజతేజమునిపాత మెఱుంగక లంక కుద్గదా
జ్ఞాతవిరోధిజాతభయశబ్దకలంకకు నేగి శోకసం
స్యూతను సీత నప్పురి నశోకనికేత నొనర్చె వింతగన్. 75

గీ. సోఁకుటెంతులు నలువంకఁ జుట్టి యున్న, జనకతనయామణి నశోకవని భజించెఁ
గేసరితనూజవాలోగ్రకీలితోగ్ర, హుతవహస్తంభనౌషధిలతిక వోలె. 76

శా. సారంగం బగుతాటకేయునిమెడన్ శార్దూలవిక్రీడితో
దారుం డై చనుదెంచురాఘవుఁడు సీతాప్రేరణం జేసి తన్

జేరన్వచ్చినతమ్మునిం గని మదిం జింతాపరుండై దశా
గారం బంత మెఱుంగులేనిమొగు లై కంటం దడి న్నింపఁగన్. 77

క. వనదేవత లీతనికా, జనకాత్మజవిరహ మనుచు సహితాశ్రువు లై
కనుఁగొనఁగ వియోగవిడం, బనకు న్దొరకొనియె దూయమానాశయుఁ డై. 78

ఉ. కుందనపున్మెకంబు నిటు గొంచు రయంబున రాక నీవు కా
నం దడ వుండినాఁడ వని నాపయి నేరము లెంచి నించి నీ
మందసితస్మితేందురుచి మామకదృష్టిచకోరి చెందకుం
డం దరువాటిలోఁ గినుక డాఁగితి వేమొ ? తలోదరీమణీ 79

మ. సకియా నీమదిలోనికోరిక ఘటింపన్ లేక మోహాంధినై వే
లకుఁ జేరం గొనఁగాక పంచవటి చుట్లన్నట్టు నామీఁదికి
న్కకు నీకున్ సమయంబె తావకవియోగం బిట్లు నైపెంగ మా
మకదేహం బిది లోహమో విరసపుంబాషాణసంగోహమో. 80

శా. నీకు న్వింతమెకంబుమీఁదఁ దమియుం బే నేమి కాదంటి నా
రాకాచంద్రున కంతరంగ మగుసారంగంబు రప్పించెదన్
గైకొమ్మా హరిణంబు నీకరమునం గన్పట్టుచుండాఁక శు
ద్ధాకారుం డతఁ డొందఁగాక భవదీయాసైకదాసోన్నతిన్. 81

సీ. నే నింతి తెపియింపఁ బ్రాణంబుతో నున్నఁ జేర రాకుండునా చిగురుఁబోణి
క్రొత్తనెత్తుట నేల బొత్తిల్లమి గజాదిచర్విత గాదుగా జలదవేణి
పోదుగా తా నొంటి గోదావరీచారుపులినకేలి ఘటింప నలినపాణి
మునిసతీగోష్ఠిఁ జెందె న టన్నఁ బొసఁగింటికెలన డాయదు గదా కీరవాణి
గీ. మున్ను సౌమిత్రిహేతిచేమక్కుకోఱఁత, వడినపగ దీర్చికొన నెంచి యడవిఁబొంచి
యున్నజగజంతరక్కసి యుపరశిఖకిఁ, గబల మైతోఁచె నేమొ కోకంబుకింతి. 82

చ. అని తలపోయు, నుస్సురను, నబ్జముఖీ నినుఁ బాయు శక్యమా
యను, వనవాసపూర్తియెడమ న్దివికేగిన మామసేవకుం
జను టుచితంబె నీ కవనిజా యనుఁ జానరొ నీసమీపమున్
నను దొరయించుకొమ్మి తగునా యను, హాయను, దుర్విధీ యనున్. 83

సీ. వని నొక్కయెడ మిన్కుఁ గని చాకచకి చూపుజనకజతనుకాంతి యని చలించుఁ
బొదరింటికిసలయం బదరిపాటుగఁ దోఁపఁ నదిగొ వైదేహికేలని భ్రమించుఁ

గలకంఠ మెలమావిఁ గంతకాకలి నింప నిదె సీతరొద యంచుఁ గదియఁ బోవుఁ
గెలఁకుతమ్మికొలంకు చలిగాలి మై సోఁక నవనినందన తావి యని తలంచు
గీ. మఱియు రఘువీరుఁ డలఁతఁ ద్రిమ్మరిన తెఱఁగు, విన్నఁ దర మొయ్యిట్టి దురవస్థ కనికరంబు
లేక వర్ణించినట్టి వాల్మీకి యెట్టి, బోయ యో కాక తొలుత టె పుట్టువాఁడు. 84

వ. ఈ కరణిఁ ధరణీకులశిఖామణి నిజహృదయపంజరవిహారకగంజళరవినోదకీరమణి యైన జానకీరమణి నెయ్యారన్యాని లక్ష్మణసమేతుఁడై వెదకుచుం బోయి ముందటఁ బురందరాదిబృందారకజయామందభుజబృంద మందోదరీశబంధ కృతపీతసీతానిమిత్తహాహాతాలూన పక్షమూలతవలన నేల ద్రాలి యున్నతన జాలి విన్నవించి యంచితవిముక్తి చెంచ క్షణాకుచాభోగమృగమదమేదురామోదసఫలిత ప్రాణవాయు వగు జటాయువున జతనయ కురవాపనై వాపసలిల యోజనంబు శుభంబుగా విరచించి, తత్క్షణంబ దక్షిణాశాముఖలక్ష్యమాణ యగు నమోముఖముఖంబున దశముఖానుజాన ప్రియసఖ్యంబు గా సంఘటించి, నిలింపులు భయంపడఁ గబంధదోర్బంధనిర్బంధ మైన కవరజయుతంబు గాఁ గొంతవడి తగుల్పడి యనంతరంబ బనశ్రుపాత్రంబు లగు రక్షఃకలత్రంబుల నేత్రంబుల కవలతరవారు లొనఁగుతరవారులం దదీయచండతర బాహుదండకదళీయుగా వేదండతుండపాండిత్యంబు హత్తుకొన వ్రక్కల్చి, యత్తఱి నరాదుండు మొండెంబు నెండఁ గొలదిండిమునుం బోనొని నైమాని కుం డై కేలుమోడ్చి నిలిచి యొక మునికిముక దనుజతను వెనసి మీకతన నతి పావనుండ నైతి నని భావిభావ్యకనిగాపశ్రమమార్య శ్రమాపథంబు సూచించి దివి కరుగ, నురుగహనసంగతం బగుమతంగమునితపోవనిం దావుకొని, శబరిన విధంబు చేరి యప్పులిందసుందరీసమాచరితపూజనోపచారి యై ఋశ్యమూక సరణివిజ్ఞాపనంబు సలుపఁ దదనుజ్ఞ చే మనోజ్ఞకీరశారికామృగనికాయింబునకు నాస్పదం బైన గహనపదంబుఁ గడచి వికచారవిందసౌగంధికానుబంధగంధిలంబును, ననుపమేయవనదేవతావితానడోలావిహరణానుకూలంబును నతి విశాలకూలానువేలఖేలావిలోలశుండాల గండమండలమదాస్వాదనానుషంగియు, ననంగజయనిషంగరంగత్తరతటరసాలసాలకుసుమ వినరవిలసదాసవాసార భరవిసారియు, ననేకలతికాపదేశలాసికాదేశికంబును, ననూనచ్ఛాయమాన మానితలతాగృహవినోద సాదరనిషాదశాతోదరీకచనిచయవిచికిల మకరంద

(82) ప్రభులింగలీలలు—ద్విపద. (గ్రం. సం. 998)

గద్యము. ఇదిపాలకురికి సోమేశప్రసాద, విదితాప్తభాషాకవిత్వప్రవీణ
భామిత్రపిడుపర్తి బసవేశపుత్ర, సోమయదేవాఖ్య సుకవీంద్రముఖ్య
ప్రణుతమైపొగడొందు ప్రభులింగలీల, యనుపమంబుగఁ బంచమాశ్వాస
మయ్యె.

ఈ పిడుపర్తి సోమయదేవకవి పాలకురికి సోమేశ్వరారాధ్యులకు శిష్యుఁడై నట్లు పైగద్యముఁ బట్టియేకాక.

శ్రీవీరశైవప్రసిద్ధ సిద్ధాంత, కోవిదశ్రీపాలకురికి సోమేశ
బసవపురాణాదిభవ్యకావ్యములు, అసమాక్షభక్తమహత్త్వంబుఁదెలిపి
ధారుణి శివభక్తి తగనిల్పినట్టి, సారవీరాచార్య శరణార్థిమీకు.

అను కృత్యాది వాక్యములను బట్టియు సువిదితము. మఱియు—

అసదృశజ్ఞాన ప్రియాశివభక్తి, రసికుండు నెల్లూరు రామలింగయ్య
నన్ను రప్పించి మన్నన గారవించి, యున్నతాసనమున నున్న పిడుపర్తి
సోమయదేవ విశుద్ధస్వభావ, శ్రీమన్మహాదేవ సేవానుభావ
కులగురుం డగుపాలకురికి సోమేశుఁ, డెలమిఁ జెప్పినకృతులిల వెలయించి
భవదీయజనకుండు బసవనార్యుండు, సవిశేషభాషదీక్షాబోధచెప్పి
బసవపురాణంబుఁ బద్యకావ్యముగ, రసికు లౌననఁగ మీరలు చేసినారు
తాతలతండ్రులతరముననుండి, ఖ్యాతిగాంచినవారు కావ్యనిర్మితిని
వింటి మీవంటి వివేకులచేతఁ, దొంటిముక్కంటిభక్తుల కథలందుఁ
ప్రభులింగలీలకుఁ బ్రతిచెప్పనరిది, అభవుభక్తిస్థితికది యాలవాలము...
కవితకర్ణాటక కావ్యంబుగానఁ, దెలియ దండలకును దెనుఁగనమీరు
శుద్ధసంవిద్రూపశోభితుఁడైన, సిద్ధవీరేశదేశికచక్రవర్తి
కమితలింగాంగసంగావధానునకు, విమలషట్చక్రాబ్జవిశదనానునకు
బ్రహ్మనాడీమధ్యపదశోధకునకు, ...
మద్గురుస్వామికి మహితాదివిధికి, సద్గతిప్రదునకు సహజకీర్తనున
కంకితంబుగ ద్విపదాభిరామముగ, శంకరభక్తులు సంతోషమంద
నానతియిందు ... ...

ఇత్యాది వాక్యములచేఁ గృతిభర్త, కృతికర్త తండ్రి వృత్తాంతము, కవి యింతకు మున్నొనర్చిన గ్రంథములు, నీప్రభులింగలీలలు కన్నడభాషలోనున్న

మూలగ్రంథమునకుఁ దెనుఁగనియు విస్పష్టము. ఈతఁడు తన గురువుగారు చెప్పిన ద్విపద బసవపురాణమునకుఁ బద్యకావ్యమును రచించినట్లు పై వాక్యములలోఁ గలదు. అది యిపు డొకరు ముద్రించుచున్నారు. శివభక్తి యుతములైన యీ ప్రభులింగలీలల శైలికై పైచరణములే చాలియున్నవి.

(83) శ్రీకృష్ణవిజయము. (గ్రం సం. 970)

ఇది యైదాశ్వాసముల మహాప్రబంధము.

గద్యము—ఇది శ్రీవిజయవాటికా కనకదుర్గా మహాదేవీ ప్రసాదలబ్ధ నిరర్గళకవితాచమత్కార మాధవవర్మవంశాలంకార శ్రీమన్మహామండలేశ్వర మహీమండలరాయ మన్నెసులుతాను శ్రీపూసపాటి గోపాలకృష్ణరాయపుత్ర వసిష్ఠగోత్ర పవిత్ర నిశ్శంకవితరణక్రీడా సంతోషితాశేష విద్వత్కవిజాల తమ్మభూపాలప్రణీతంబైన శ్రీకృష్ణవిజయంబు

మాకుదొరకినప్రతులలోఁ గృత్యాదిపద్యములులేవు. కథ పేరునుబట్టియే స్పష్టము. కవిత్వము ప్రభుకవిత్వము. ఆముక్తమాల్యద, చంద్రికాపరిణయము, నిదియు నాయాకాలముల ప్రభుకవిత్వములకు మచ్చుముక్కలు. శైలి—.

సీ. నవమందహాసకందళలీల హరిచోట నరిచోట నట్టహాసాంకురంబు
నమృతంబు చిల్కు నెయ్యపుఁబల్కు హరిచాయ నరిచాయఁ గోపనిష్ఠురతరోక్తి
విరితూపుమాపు బిత్తరిగాపు హరిచెంత నరిచెంత శిఖిశిఖాభరనిరీక్ష
చటులవిద్యుల్లతాసమవృత్తి హరిపజ్జ నరిపజ్జ ననలకీలానువృత్తి
గీ. వెలయశృంగారరసమును వీరరసము, నిరుదెసలయందు వెదచల్లు నిగురుఁబోణి
పోణిమితెలుంగుఁ గాంచుగీర్వాణనీల, వేఱులాశ్చర్యరసధుర్యవాణులైరి.

ఉ. ఆరయఁ జక్రదైన్యదశ హ్రాస్వతగాంచఁ జకోరతృష్ణలం
దేరను దీర్ఘవృత్తి యతిదీర్ఘము తాను వియుక్తకోటిని
ట్టూరుపుగాడ్పు లంచుఁ దెలుపొప్పఁగఁ దెప్పుడురీతి హ్రాస్వదీ
ర్ఘోరుతరప్లుతస్వరము లూఁది వచించెను గుక్కుటౌఘముల్.

చ. [illegible]కేగి యందుఁ బలసూదను డెందము హర్షమందఁగా
నరకుని యంత్యలోకగమనం బెఱిఁగించి తదంబకున్ మనో
హరమణి కుండల ద్వితయమర్పణసేయఁ దగుం బ్రయోజనాం
తరమును నంద [illegible]నవనంబున నొక్కటి సంఘటిల్లెడుఁ.

ఈ ప్రబంధము బెజవాడ కనకదుర్గాంబకుఁ గృతియీయఁబడినది. కాళయుక్తి నామసంవత్సర కార్తిక శు ౧౧ జయవారము చిట్టెయ్యగారి నరసింహదాసుఁడు వ్రాసినప్రతి.

(84) వీరభద్రవిజయము. (గ్రం. సం. 978)

ఈగ్రంథగద్యము:—శ్రీమన్మహేశ్వర యివ్వటూరి ఆరాధ్యసోమనాథదేవ శ్రీపాదపద్మారాధక కేసనామాత్యపుత్ర పోతయనామధేయప్రణీతం బైన వీరభద్ర విజయం బనుపురాణకథయందు—నాలుగాశ్వాసములు గలవి. కథ కుమారసంభ వాదియైనది. ఇక్కవి శైవుఁడు. భాగవతము నాంధ్రీకరించి బమ్మెరపోతరాజు తండ్రియుఁ గేసనయే యగుటచేత నీపోతయు నాపోతయు నొక్కఁడేయని వీర భద్రవిజయనిర్మాణమును బమ్మెరపోతరాజుపై నారోపించి పండితు లిదివఱకుఁ గొంత వాదప్రతివాదములం గావించిన యవసరమున నీగ్రంథవిషయమును బలువురు విని యే యున్నారు. కావున నంతగా వ్రాయఁబనిలేదు. శైలికై కొన్ని పద్దెములు.

చ. ఘనతర మాతులుంగ పటుఖర్జురరంభకదంబసింబచం
దననవచంపకప్రముఖతాలతమాల విశాల సాలలో
చనవరగంధసార ఘనసారయుదుంబర చూతకేతకీ
పనసలవంగలుంగితిరుపంక్తుల నొప్పెడి దాని వెండియున్.

శా. రారే యేమవు మాన్పరే మనసిజు న్రక్షింపరే కావరే
పోరే కుమ్మెలఁగింపరే సిరిక నాపుణ్యంబు పిన్పింపరే
తేరే దేవర వేఁడి నా పనిమితేన్ దీర్ఘాయు సంతుష్టిగా
నీరే మంగళసూత్రబంధనము మీ కెంతేని పుణ్యంబగున్.

శా. కైలాసాచలవాస నీవు ధవళాకారుండ వై యుండఁగాఁ
గాలాంభోధరదీప్తిమెచ్చగ భుజంగభ్రూంగ సంకాశమై
నీలచ్ఛాయ యిదేమిభంగిఁ బొడ మెన్నీకంఠకోణంబునన్
వాలాయంబుగ నాకుఁ జెప్పుము కృపన్ వాణీశసంపూజితా.

ఈప్రతి దుర్ముఖినామ సం. ఆశ్వయుజ శు॥ ౧౫ సోమవారము శివదేవుని చిక్కాలలో కపిల జోగిరాజుగారి కొమాళ్లు మల్లయ్యగారు వ్రాసిన...

(85) లక్షణశిరోమణి. (గ్రం. సం. 948)

ఇదియొక లక్షణగ్రంథము. వెంకటరమణకవికృతము. ప్రథమాశ్వాస ప్రారంభమునఁ దనగురువును—

గీ. తరణివాయూన్వయాబ్ధిసుధాంశుఁ డనఁగ, వెలయు మద్గురుచాతుర్య వితతకలిత
శబ్దతర్కాది సకలశాస్త్రప్రవీణుఁ, గవిజనబ్రహ్మ నరసింహకవిఁ దలంతు.

అని తలంచియున్నాఁడు. గద్యమిట్లున్నది:—

"ఇది శ్రీమద్వేంకటరమణకరుణాకటాక్ష వీక్షణసంప్రాప్త సహజసారస్వత విశ్రుతాశ్రాంతవిశ్రాణన సంతతసంతోషితామందానందకందళిత నిఖిలధరాబృందారకబృంద నందవరవంశోత్తంస సకలకవిరాజమిత్ర పోత్తపువంశపవిత్ర గౌతమగోత్రాశ్వలాయనసూత్ర సుచరిత్ర పసిండికొండ దుగ్గరాజు వెంగనమంత్రి పౌత్ర రామయామాత్యపుత్ర మాదూరి రఘునాథయ్య ప్రధానదౌహిత్ర, అశేషవిద్వత్కవిజన కృతాదరణపాత్ర చతురుపాయధురీణ కార్యఖడ్గప్రవీణ సకలసుకవిజనాంగీకృత దత్తనిశ్శంకలక్షణచక్రవర్తి బిరుదాంక వేంకటరమణార్యప్రణీతంబైన సకలలక్షణసంయుత సుధాబ్ధిసంపూర్ణ చంద్రోదయంబగు లక్షణశిరోమణియందు..."

ఇది యప్పకవీయమువంటి పెద్దపుస్తకము:—వర్ణములు, గణములు యతులు, ప్రాసములు, వృత్తములు, బంధములు మొదలగువానికి లక్ష్యలక్షణములు విపులముగఁ గలవు.

గీ. తగుబు కారాంతశబ్దముల్ ద్వంద్వమైన, యపుడుమీఁదటిబుత్వమ్ములణఁగి రేఫ
లగును తద్వర్ణమిశ్రంబు లగుమహేంద్ర, ధాత్రశంకరనుతపద్మనేత్ర కృష్ణ.

శబ్దశాసనుఁడు, ఆదిపర్వము, ఉత్పల ర-వ పాదమునద్వంద్వమున ద్వంద్వసమాసంబగుట బుకారాంత రేఫయగుటకు ప్రయోగలక్ష్యం—

ఉ. క్షత్రియవంశులై ధరణిఁగావఁగఁబుట్టిన ... రామమాం
ధాత్రరఘుక్షితీశులు ముదంబునఁగాచిరె యేయుగంబున౯.

ఈపుస్తకము కాగితములమీఁద వ్రాయఁబడినది. వ్రాఁతయెవ్వరో కన్నడ దేశవాసులు వ్రాసినట్లున్నది.

(86) వీరశైవదీక్షాబోధ. (గ్రం. సం. 1103)

ఇది పిడుపర్తి బసవేశ్వరకవి రచించిన యొక ద్విపద శైవప్రబంధము. రెండాశ్వాసములు మాత్రమే యున్నవి. ఇక్కవి—

"పిన్నప్రాయమునఁ జెప్పితి శివకథలు, ప్రన్ననితెనుఁగునఁ బదరితిఁగొన్ని
నడివయస్సునఁ బిళ్లనయనారిచరిత, నొడివితి ద్విపదగా నూతనోక్తులను
కాలమానన్నంబు గాకటమున్న, లాలితకావ్యకళాప్రౌఢిపేర్మి
సకలాగమపురాణసమ్మతంబైన, యొకశివకథ యింక నొనరింపవలయు"

అని యూహించుకొనుచుండఁగా—

వరచరిత్రుఁడు భరద్వాజగోత్రుండు, ...

కోవిద మిత్రుండు కులపవిత్రుండు, శైవబంధుఁడు సత్యసంధుఁ డుత్తముఁడు

తురగఖురోద్ధూత ధూళిధూసరిత, పరరాజ కీర్తిప్రభాపటలుండు ...

ఘనలింగసత్కళా కౌముదీపాన, జనితప్రమోదలోచనచకోరుండు.

... వీరబాణావనినాథు, పుత్త్రుఁడై కవిరాజపుంగవస్తోత్ర

పాత్రుఁడై వైరిభూపాలకగర్వ, జైత్రుఁడై సత్కృపాసాంద్రవిశాల.

నేత్రుఁడై చనుతిమ్మనృపవరేణ్యుండు ... ... (ఇక్కడనొక పత్రము విఱిగిపోయినందునఁ గృతి భర్తపేరు తెలియలేదు. ఆశ్వాసాద్యంతముల యందన్ని తావులనుగూడ—

" వీరబాణుని తిమ్మవిభునికుమార, వీరసద్గుణహార విమలవిహార "

యని చెప్పుచుండుటచే వీరనృపతియని తలంపవలయును.

తెలుఁగుకవిత్వంబు తేటగాఁజెప్పఁ, బలియుండు పిడుపర్తి బసవనాహ్వయుఁడు (అనియెంచి)

ననుఁ బిలిపించి సన్మానంబుచేసి, వినయమున విభూతివీడ్యంబులిచ్చి

క్రితము దీక్షాబోధ కెరియపద్మగుసు, రతిఁగన్నడంబున రగడగావించెఁ

దెలుఁగుననాకృతి ద్విపదగామీర, లలవరింపుండు మాకభిమతం బనుఁడు.

తాను దీనిని రచించినట్లు తెల్పుకొనియెను. ఇతఁడు ప్రభులింగలీలలు ద్విపదగానొనర్చిన సోమనాథునితండ్రి. ఈతని కవిత్వము చక్కగానున్నది.

(87) హరభక్తవిలాసము. (గ్రం. సం. 1124)

ఈ గ్రంథమునకు గద్యము.

" ఇది శ్రీమచ్చెన్నమల్లికార్జున కరుణాకటాక్ష లబ్ధకవితామాధురీధురీణ కాశికగోత్రపవిత్ర శ్రీగిరిరాజపుత్ర సుకవిజనవిధేయ పాపయనామధేయప్రణీతంబైన స్కాందోపపురాణంబున" అని యున్నది. దీనింబట్టి దీనికి స్కాందోపపురాణము, హరభక్తవిలాసము నను రెండుపేరులున్నట్లు తేలుచున్నది. ఐదాశ్వాసములుగలది. ఇందు శివనాథుఁడు, పశుపతి, నంబుఁడు, ధీరుఁడు, యజ్ఞదత్తుఁడు, తిలకాపతి, వాగీశుఁడు, హరదత్తుఁడు, విచారపత్తుఁడు, కలికామదేవుఁడు, సత్యదాసుఁడు, మొదలగు శివభక్తులకథలు వర్ణింపఁబడినవి. విష్ణుభక్తులచరిత్రమునకుఁ బరమయోగివిలాస మిట్టిదియే. మొదట నించుమించు ౨౦ పత్రములు దస్పుఁ

గజ్జివలె నంటుకొనిపోయి యుండుటచేఁ గవిపూర్వోత్తరములు తెలిసికొనవలను పడలేదు. శైలికై కొన్నిపద్యములు.

సీ. ముంగిల్లకడకుఁ జేరంగనీరే కదా నడువీథినైనను నడువనీరు
ధనధాన్యము లొసంగఁ గొననొల్లరే కదా పూనిమ్రొక్కైనను బుచ్చికోరు
చిన్నమాతులనీరు చేఁదనీరేగదా యంబుజాకర మైన నంటనీరు
మొనసి యేచదువులు విననీయరే కదా బలుదూరముననైన నిలువనీరు
గీ. మహిని బెద్దలెల్ల మాతంగకులజుల, నిట్టిహీనజాతిఁ బుట్టుకంటెఁ
బక్షిజాతినైనఁ బశుమృగజాతుల, యందు నైనఁ బుట్టు టర్హ మరయ.

శా. ఆజైవాతృకఖండభూషణమనోజ్ఞాగారపూర్వావనీ
రాజీవోత్పలకైరవాదిసుమనోరమ్యంబు మాధుర్య వి
భ్రాజత్పుష్కరముల్ దృషత్ఫలకసోపానస్ఫురత్కూలమై
రాజిల్లంగ సరోవరం బొకటి నిర్మాణం బొనర్చెన్ మహిన్.

ఉ. అకటా లోకవిరుద్ధకార్య మెటు సేయం గూడునే ప్రాణనా
యక వేదాగమశాస్త్రపుంజముల నెం దైన న్విచారింప భా
ర్యకుఁ గేల్మోడ్చుట యుక్తమంట కలదే యత్యంతఘోరాఘ మూ
రకనన్ జెందఁగఁ జేయుటేతగవు సర్వజ్ఞుండ వై యుండియున్.

దీనిని ఏలూరు, మ॥ మల్లంపల్లి కోటీశ్వరశర్మగా రొసంగిరి.

(౪౮) పాషండోపాఖ్యానము. (గ్రం. సం. 1101)

ఈ గ్రంథము కోటబాపనయ్య కుమారుఁడు శివరామయ్య రచియించెను. కౌశికగోత్రోద్భవుఁడు. ఇక్కవి మాటలంబట్టి బ్రాహ్మణుండని తోఁపదు. వంశకర్తను జెప్పుచు,

క. ఆకౌశికగోత్రాబ్ధిసుధా కరుఁడఖిలైకదానధర్మకళాసు
శ్లోకుఁడు చెంగయ్యయనం, గాకీర్తిరహించెఁ గోటకరణం బగుచున్.

అతఁడు బొట్టినాయకుఁ బడస, పాపచారిత్రుఁడు వేంకటాద్రి, బాపనయ్య [illegible] పేరులు తెల్పుటచేతను కోటకరణము, కోటసీమకరణము, మేధాశక్తి పేరునతో లెక్కలు వ్రాయఁదొడఁగె, బాపనయ్య యొసంగు బాఁపనయ్యల కగ్ర[illegible]బులు, వారలలో మహాగణకవర్యుఁడు, ఇత్యాదిపదములఁ దలఁచు విశేషణ[illegible] తమవంశస్థులం గూర్చి చెప్పుటచేతను గాయస్థుఁడు కానోపును. [illegible] "ఇది శ్రీమత్కాళికాంబావరప్రసాదలబ్ధ సాహిత్యవైభవ

సదాశివస్వరూప సద్గురుచరణారుణరాజీవసేవాసమాసాది తాద్వైతానుభవ కౌశికగోత్ర సుధార్ణవ కైరవబాంధవ కోటబాపనయ్య తనూభవ సవినయగుణ విధేయ శివరామనామధేయ " యనియే చెప్పికొనినాఁడు. కాళహస్తీశ్వరునకుఁ గృతినర్పించుట,

... " అట్టి యభినవధూర్జటి యస్మదీయ, దేశికస్వామి కరుణావిధేయుఁ డగుచు."

సానందోపాఖ్యానమును రచింపుమని యానతిచ్చినట్లు తెల్పుట, కోట కరణములుగాఁ జెప్పకొనుట యిట్టివానింబట్టి యీకవీంద్రుఁడు నెల్లూరిమండల నివాసియగుట నిక్కము.

ఇది మైదాశ్వాసముల ప్రబంధము—నాతికఠినపదఘటితమైన కవనము, "నెమలికన్నీరు వేటకానికిఁ బ్రియంబుగాదు" "తివిగితలగొట్టఁబంచినఁ జెప్పులకు బండ్రాడురీతి" "మనవి చెప్పఁబోయి పెనుగొడవలు తెచ్చుకొన్నరీతి" నిట్టు లోకోక్తులందందు సమయోచితముగఁ బ్రయోగించును శైలికై—

క. నావుఁడు గంపము భయముక్, భావంబునఁ బెనఁగొనంగ భాస్కరతనయుం
డావృత్తాంతము విని మది, లోఁ వెఱగందుచును మిత్రలోకముఁ దానుక్.

ఉ. ముందటిబింక మెల్ల నొకమూల వసింపఁగఁ జేసి కింకరు
ల్ముందఱవంకఁ గొల్వఁ జని మూఁడు గవుల్లను దాఁటి యచ్చటన్
సందడిఁ బౌరలోకములసందునఁ బొందుగ నిల్చి కాంచె సా
నందువిమాన మానుజనందితసద్గణబృందు నయ్యెడన్.

గీ. మిగులఁ బిచ్చుకుంటు మీఁద గంగాప్రవాహంబు వచ్చినట్టులయ్యె దేవ!
నన్ను ధన్యుఁ జేయ నెన్ని విచారి వోట, కరుగుదెంచు టెల్ల ననఘచరిత.

ఉ. తామస మేల రండు ప్రమదంబున మద్భవనంబుఁ జూచి పా
ద్యామలసత్క్రియల్ వడయుఁ డన్న జటీంద్రుఁడు మందహాసముక్
మోమున నంకురింప మునిముఖ్యులుఁదాను విమానరాజముం
బ్రేమము మీఱ డిగ్గెఁ బరేతవిభుండు మహానురాగుఁడై.

పుస్తకమతిశిథిలమైనది—దీనిని పెదపాడు నివాసులు మ॥ నందివాడ వేంకట సుబ్బారాయఁడుగా రిచ్చినారు.

(89) బసవపురాణము. (గ్రం. సం. 1127)

పాల్కురికి సోమనాథకవిప్రణీతము ద్విపదకావ్యము. ౧ ... కర్ణాటదేశములోని గొబ్బూరునివాసి సంగనామాత్యున కంకితమొనర్పఁ...
పాటింపఁదగిన కర్ణాటభూమికిని, కోటీరమై యొప్పుగొబ్బూరసంగ, నా...

గురుపరతంత్రుండు గొబ్బూరివిభుఁడు, పరమశివాచార పథవర్తనుండు
లింగైకనిష్ఠావిలీనమానసుఁడు, సంగనామాత్యుండు జగదుపకారి ...
బసవసన్నిహితసద్భావాత్మసాంఖ్య, బసవసన్నిహితసద్భావసంగాఖ్య
శ్రీలింగమధనవిలోలకేళివి, శాలసౌఖ్యానంద సంగనామాత్య.
గొబ్బూరిమాదన్న కూరిమిశిష్య.

ఇత్యాద్యాశ్వాసాద్యంత వాక్యములంబట్టి స్పష్టము. ఈ కవియే పండితారాధ్యచరిత్రమును రచించినది.

గద్యమిట్లున్నది—

ఇదియసంఖ్యాతమాహేశ్వరదివ్య, పదపద్మసౌరభభ్రమరాయమాణ
జంగమలింగప్రసాదోపభోగ, సంగతసుఖసుధాశరధినిమగ్న
సుకృతాత్మపాలకురికి సోమనాథ, సుకవిప్రణీతమై శోభిల్లి తనరి
చరలింగ ఘనకరస్థలవిశ్వనాథ, వరకృపాంచితకవిత్వ స్ఫూర్తిఁబేర్చి
చనుబసవపురాణ మనుకథయందు, ననుపమంబుగఁ బ్రథమాశ్వాసమయ్యె.

ఏడాశ్వాసములపురాణము. దీనికే పిడుపర్తి సోమదేవకవి పద్యకావ్యముం గావించెను.

ఈకవి తనతల్లిదండ్రులను గురువును స్నేహితులను గ్రంథవిషయము నీక్రిందిరీతిం జెప్పుకొనియెను.

పరఁగు వేణోక్తి నీశ్వరకులజుండ, శరణజనాశ్రయ సకలస్వరూప ...
భాగ్రజిష్ణుఁ డగువిష్ణురామదేవుండు, తేజిష్ణయగు శ్రియాదేవి యమ్మయును
గారవింపఁగ నొప్పగాదిలిసుతుఁడ, వీరమాహేశ్వరాచారవ్రతుండ
ఖ్యాతిచే సద్భక్తి గలకట్టకూరి, పోతిదేవుని పదాంబుజ షట్పదుండ ...
వడగాము రామేశువరశిష్యుఁడనఁగఁ, బడు చెన్నగాముని ప్రాణసఖుండ
సలిఁ బాల్కురికిసోమనాథుఁ డనంగ, నెలసినవాఁడ నిర్మలచరిత్రుండ
నురుతరగద్య పద్యోక్తులకంటె, సరసమై పరఁగిన జాను తెనుంగు
చర్చింపఁగా సర్వసామాన్యమగుటఁ, గూర్చెదద్విపదలు కోర్కిదైవాఱ ...
అతతబసవపురాతనభక్త, గీతార్థసమితియె మాతృకగాఁగఁ
బూరితంబై యొప్పు పురాసలలోని, దారంబుక్రియఁ బురాతనభక్తవితతి
చరితలలో పలసంధిల్లు బసవ, చరిత యేవర్ణింతు సత్కృతియందు—

ఈ ప్రతి భావనామసంవత్సర పుష్య శు ౭ బుధవారము వఱకు బూరుగుపల్లి లింగయ్య అయ్యవార్లుగారి ప్రతింజూచి గోపరాజు రాయపరాజు కుమారుఁడు కనకరాజు వ్రాసినది.

శ్రీరస్తు.

ఆంధ్ర సాహిత్య పరిషత్తు.

(TELUGU ACADEMY.)

రాక్షసనామసంవత్సరకార్యనివేదనము.

పోషకుల సంఖ్యలో మార్పులు లేవు :—ఈ సంవత్సరమున నూతనముగా ముగ్గురు యావజ్జీవసభ్యులుగాఁ జేరిరి. యావజ్జీవసభ్యు లగు దివాన్ బహదరు ముట్నూరి ఆదినారాయణయ్యగారు కాలధర్మము నొందిరి. కాఁబట్టి యిప్పటి యావజ్జీవసభ్యుల సంఖ్య ముప్పది యొకటి యైనది.

నిరుటిసాధారణసభ్యుల సంఖ్య 174. వీరిలోఁ జందా లీయనివారును సభ్యులుగా నుండ నిష్టము లేదని తెల్పినవారునుఁ గలసి 52 తగ్గిరి. 4 గురు చందాదారులుగ మాఱిరి. 18 గురు క్రొత్తవారు చేరిరి. సంవత్సరాంతమునఁ గల సాధారణసభ్యుల సంఖ్య 136.

ఇదివఱకున్న గౌరవార్థసభ్యుల సంఖ్య 38. అందు, ఆకొండి వ్యాసమూర్తి శాస్త్రిగారు, శొంఠి భద్రాద్రి రామశాస్త్రిగారును గాలధర్మము నొందిరి. కాన నిపుడు 36 రున్నారు.

సంవత్సరాంతమున కున్న నానావిధ సభ్యులసంఖ్య యీక్రింద వివరింపఁ బడినది.

ప్రతిష్ఠాపకులు.	2.
పోషకులు.	7.
యావజ్జీవసభ్యులు.	31.
సాధారణసభ్యులు.	136.
గౌరవార్థసభ్యులు.	36.

దివాన్ బహదరు ముట్నూరి ఆదినారాయణయ్యగారు, అకొండి వ్యాసమూర్తి శాస్త్రిగారు, శొంఠి భద్రాద్రి రామశాస్త్రిగారు వీరు ముగ్గురును గతించుటచే బరిషత్తునకే కాక యాంధ్రలోకమునకుఁగూడ లోటు వాటిల్లినది.

— * కార్యనిర్వాహకసభ. * —

కార్యనిర్వాహక సభలోఁ జేరిన దివాన్ బహదరు ముట్నూరి ఆదినారాయణయ్యగారు, గురుజాడ వేంకటప్పారావుగారును స్వర్గస్థులగుటచే వారికి మాఱుగా నితరుల నియమింపవలసి యున్నది. ఈ సభయందు వేఱేమియు మార్పులు లేవు.

శ్రీబొబ్బిలి మహారాజావారీసంవత్సరమున సభాపతిగ నుండునట్లు గత సంవత్సర సభలోఁ దీర్మానమైనది గాని వారు దాని కంగీకరింపలేదు.

— • పరిషత్పత్రికాప్రకటనము. • —

గతసంవత్సరము నందువలెనే యీవత్సరమునఁ గూడఁ బరిషత్పత్రిక మాసపత్రికగానే ప్రకటింపఁబడినది. పరిషత్కార్యస్థానమున నుండు పండితులు బ్ర. మల్లాది సూర్యనారాయణశాస్త్రిగారు రాజమహేంద్రవరము కళాశాలోపాధ్యాయులుగ జూనునెలలో వెళ్లుటచేతను మఱికొన్ని కారణముల చేతనుఁ గొన్ని మాసములలో సకాలమునఁ బత్రిక వెడలుట కవకాశము లేకపోయినది. సాధ్యమగునంతవఱకు నీకిముం దాలస్యము లేకుండు యత్నము చేయఁబడును. గతసంవత్సరములో నారంభించిన చెదలువాడ మల్లయకవి విరచిత విప్రనారాయణచరిత్రము పత్రికాముఖముననే పూర్తియైనది. పాఠకుల కిప్పుడది విక్రయమునకు సిద్ధముగా నున్నది. ఈ వత్సరమునఁ జంపూరామాయణమను నాంధ్రగ్రంథమును బ్రకటించుచున్నారము. విప్రనారాయణచరిత్రమువలె నిదికూడఁ గార్వేటినగరసంస్థానమునందే పుట్టినది. ఋగ్వేదికవి వేంకటాచలపతికవి కృతము. కార్వేటినగరసంస్థానాధీశుఁ డగు కసవభూపాలున కంకితము. దీనికని రెండవప్రతి యెక్కడ నున్నట్లు కనఁబడదు. దొరతనమువారి పుస్తకభాండాగారమున లేదు. ఎవ్వరియొద్దనైన నొకప్రతి యున్న నంపుదరుగాక! ఇప్పటికి నాలుగాశ్వాసములైనది. మఱినాలుగున్నవి. ఈయేఁటఁ బత్రికలోఁ బ్రకటింపఁబడిన వ్యాసాదుల శీర్షికలును దత్తత్కర్తల నామములును ౧ వ యనుబంధమునఁ జూడఁదగును.

పరిషత్సభ్యులు కాని పత్రికచందాదారులు ప్రాఁతవారు 74 గురు. క్రొత్తవారు 37 గురు. మొత్తము 111 రు.

— * పుస్తకభాండాగారము. * —

ఈ సంవత్సరమున సంపాదింపఁబడిన గ్రంథములు :—.

ముద్రితములు :—గ్రంథకర్తలును వానిం బ్రచురించినవారును బంపిన గ్రంథములు 42. కొనినవి 57. మొత్తము 99. కొనిన 57 పుస్తకముల వెల రు. 224–5–0 ఉచితముగ వచ్చినవాని వెల రు. 31–0–6 లు. మొత్తము గ్రంథముల విలువ రు. 255–5–6 ఇప్పటివఱకున్న యచ్చుపుస్తకములు 553 వీని వెల రు. 1133–11–6.

వ్రాఁతపుస్తకములు :—క్రిందటిసంవత్సరమున నున్నముగ్గురు గ్రంథసంపాదకులు రమారమి యాఱునెలలమాత్రము వఱకును గ్రంథములను సంపాదించిరి. వారికిఁ జేయఁదగినపని యంతగా నున్నట్లు కనఁబడకపోవుటచే వారి నంతట నిలుపుచేయుట యైనది.

ఈ సంవత్సరమున సంపాదింపఁబడిన లిఖితపుస్తకముల సంఖ్య. 735 వీనితోఁగూడ భాండాగారమున నున్న వ్రాఁతపుస్తకముల సంఖ్య. 3850 వీనిలో 3000 పుస్తకములకు సంస్కృతమునకుఁ దెనుఁగునకు వేఱుగా నకారాది పట్టిక సిద్ధమైనది. లక్షణగ్రంథములు, పురాణములు, కావ్యములు నీరీతిగా విషయవిభాగమును దెలుపుపట్టిక నొకటి వ్రాయవలసి యున్నది. ఇప్పటివఱకు 3800 కుఁ బట్టిక సిద్ధమైనది.

గ్రంథసంపాదకులీసంవత్సరమున సంపాదించిన గ్రంథములలో (1) తాళ్లపాక తిరువేంగళయ్య వ్రాసిన బాలప్రబోధిక (అమరము ప్రథమ కాండమునకుఁ టీక), (2) శేషభట్టరు అప్పలాచార్యకృత మగు రామకృష్ణవిలాసము (మూఁడాశ్వాసములు), (3) స్వాత్మారామశుకసారము (కవిపేరు తెలియదు), (4) ద్వాత్రింశత్సాలభంజికలద్విపద, (5) నారాయణకవిరచిత వజ్రాభ్యుదయము, (6) దేవులపల్లి వేంకటకవికృతాంధ్రచింతామణి (వైద్యపద్యకావ్యము), (7) మర్దనకవి సీతావిజయము, (8) హరొన్నయకవి జ్యోతిషరత్నాకరము (పద్యము), (9) ఎలకూచిబాలసరస్వతి రాఘవయాదవపాండవీయము, (10) బేతాళపంచవింశతి (పద్యకావ్యము), (11) రామదాసకవికృతమగు నేకశిలానగరమాహాత్మ్యము మొదలైన గ్రంథములున్నవి.

చెన్నపురి నివాసులగు మ॥ వి. వి. సుబ్బరామయ్యసెట్టిగారు 19 తాళపత్రగ్రంథముల నిచ్చిరి. అందు, వేంగనామాత్య పుత్త్రుఁడగు శేషాచలకవికృత

మగు మహాలక్ష్మీపరిణయము (మూఁడాశ్వాసములది), మాధవకవివిరచిత భగవద్గీతాయోగశాస్త్రము (పద్యకావ్యము), శ్యామరాయకవి విరచిత రామాయణ వచనము (బాలాయోధ్యా కాండములు), మె. సాంద్రీసుదొరగారి కోరికపై పైఁడిపాటి కొండయ్యకుమారుఁడు పాపయ్యరచించిన రంగనాథ రామాయణవచనము (యుద్ధకాండములో 200 పుటలు), మఱి 10 చిన్నశతకములు మొదలైనవి గలవు. వీనినొసంగిన సుబ్బరామయ్యసెట్టిగారి కిందుమూలముగాఁ బరిషత్కృతజ్ఞతను బ్రకటించుచున్నారము.

ఈ సంవత్సరమున గ్రంథముల నిచ్చినవారిపేరులు మొదలైనవి 2 వ యనుబంధమునఁ జూపఁబడినవి.

ఈవత్సరమునఁ జెన్నపురిలో నఖిలభారతవర్షీయసప్తమాయుర్వేదసమ్మేళనసభాసందర్భమున నడచిన ప్రదర్శనమునఁ బరిషద్భాండాగారమునం గల 29 వైద్యగ్రంథములును వైద్యప్రశంస గల యనితల్లిశాసనమును బ్రదర్శింపఁబడినవి. గ్రంథములం బ్రదర్శించినందు కొకరజతపతకమును శాసనమున కొకప్రశంసాపత్రమును బ్రదర్శనాధికారులు పరిషత్తున కొసంగిరి.

— * నిఘంటునిర్మాణము. * —

భారతప్రయోగానుక్రమణికకై పదములు వ్రాయుట పూర్తియైనది. 1915 సంవత్సరము నవంబరు నెలనుండి నిఘంటువు వ్రాయుట ప్రారంభమైనది. ఈపనికి బ్ర॥ వేదము వేంకటరాయశాస్త్రిగారు ముఖ్యసంపాదకులుగా నియమింపఁబడిరి. వీరితో నిరువురు సాహాయ్యకులు నొక వ్రాయసకాఁడు నున్నారు. వీరిజీతముల వివరము :—

ముఖ్యసంపాదకునకు నెలకు ...	...	...	225—0—0
ప్రథమసాహాయ్యకునకు	...	...	40—0—0
ద్వితీయసాహాయ్యకునకు	...	...	25—0—0
వ్రాయసకానికి ...	...	...	25—0—0
			310—0—0

నిఘంటు నిర్మించుపద్ధతిఁ జూపుటకై 100 పదములను మచ్చునకువ్రాసి యచ్చున కిచ్చినారు. ఈ మచ్చుప్రతి సిద్ధమైన పిమ్మటఁ బండితులకుఁ బంపి వారి వారి యభిప్రాయములను దెలిసికొనవలసి యున్నది. వ్రాసినపదములంబట్టి భార

తానుక్రమణిక సమకూర్పవలసి యున్నది. ఈ నిఘంటుకార్యమునకుఁ బరిషత్కార్యస్థానములోఁ దావుచాలక సమీపమున నున్న యొకమిద్దె నద్దెకుఁ దీసి యందుంచినారము.

— * గ్రంథప్రకటనము * —

పత్రికలోఁ బ్రారంభింపఁబడిన విప్రనారాయణచరిత్రము విడిగాఁ బుస్తకరూపమునఁ గూడఁ బ్రకటింపఁబడినది. ఇన్నూఱుసంవత్సరములకు ముందు సముఖము వేంకటకృష్ణప్పనాయఁకునిచే రచియింపఁబడిన జైమినిభారతవచనకావ్యము గూడఁ బ్రకటింపఁబడినది. ఈ పుస్తకముద్రణమున కైనద్రవ్య మంతయు దొడ్డప్పనాయఁకనూరు వడగరై జమీందారులును, పై వేంకటకృష్ణప్పనాయఁకుని బంధువులు నగు దివాన్ బహదరు ఆనరెబిల్ వి. రామభద్రనాయఁడుగారు తామిచ్చెదమని గతసంవత్సరము బళ్లారిలో జరగిన సభలో వాగ్దానము చేసియున్నారు.

కవిజనాశ్రయము ముద్రణమైనది. పీఠిక తరువాయి యున్నది. శీఘ్రకాలములో నిదియుఁ బ్రకటింపఁబడును. సిద్ధముగా నున్న—

1. విప్రనారాయణచరిత్రము వెల. 0— 8—0.

2. జైమినిభారతము. వెల. 0—12—0.

పరిషత్సభ్యుల కీరెంటును సగముచెలకే దొరకును.

భారతము—భారతములో యాదిపర్వము నీ సంవత్సరమున నిర్దుష్టముగాఁ బాఠభేదములతోడఁ బ్రకటించునట్లు గతసభలో మొదట నిశ్చయింపఁబడినది; గాని యుద్యోగపర్వముం బ్రకటింపవలయు నని యిటీవలఁ గార్యనిర్వాహకసభవారు తీర్మానించిరి. ఎంత యత్నించినను నీపనికిఁ గావలసిన పండితుల నొక్కచో సమావేశము చేయుట సమకూడినది గాదు. కావునఁ గార్యమును రెండుభాగములుగ విభజించి యందు మొదటిభాగ మగు పాఠములనెత్తి వ్రాయుట యనుపని ప్రారంభింపఁబడినది. ఇప్పటి కుద్యోగపర్వప్రతు లిరువదియేడు దొరకినవి. వానిని బరీక్షించి మొదటిమూఁడాశ్వాసములలోని పాఠములను రాజమహేంద్రవర వాస్తవ్యులు బ్ర. మల్లాది సూర్యనారాయణశాస్త్రిగారు, కొంపెల్ల సుబ్బరాయశాస్త్రిగారు నను నిద్దఱు వ్రాయుచున్నారు. నాలుగవయాశ్వాసములోని పాఠములను గుంటూరుపండితులచే వ్రాయించుట కేర్పాటు జరుగుచున్నది. పాఠములు వ్రాయుట యైనపిదప వానిని బరీక్షించి గ్రాహ్యాగ్రాహ్యవివేచనము చేయవలసియున్నది. ఇదియే రెంటిలో ముఖ్యమగు భాగము.

— * వ్యాసలేఖనబహుమానము. * —

గతసంవత్సరమున బళ్లారి పురవాసులు "యుద్ధవిషయమై చక్కని వ్యాసము వ్రాసినవారికి రు 100 లు బహుమాన మిచ్చెదము కాఁబట్టి మీరీయుద్దేశమును బత్రికాముఖమునఁ బ్రకటించి వచ్చిన వ్యాసములం బరీక్షించి బహుమాన మెవ్వరికీయవలసినదియు నిశ్చయింపుఁ" డని పరిషత్తువారిం గోరియున్నందున వారు నాప్రకారము "భారతీయ యుద్ధధర్మములకును, అధునాతన పాశ్చాత్య యుద్ధధర్మములకును గల భేదాభేదములు" (Hindu Ethics of War in the light of Modern Wars) అను విషయమును గూర్చి వ్యాసములను వ్రాసి పంపుఁ డని పత్రికాముఖంబునం బ్రకటించిరి. పదంపడి యావ్యాసలేఖనమున కిచ్చెదమనిన బహుమానము స్వల్ప మని తోఁచి పరిషత్తువారుఁ గూడ నింకొక రు 100 ల నిచ్చులాగున నిర్ణయించి మరల నొక క్రొత్తప్రకటనముం జేసిరి. దాని ననుసరించి 6 వ్యాసములు వచ్చినవి. అందు (1) అనంతపురము జిల్లా మడకసిరానివాసి యగు బి. గురురాజారావుగారు (2) పర్లాకిమిడినివాసి పి. జగన్నాథస్వామి, బి.ఏ., గారు ననువారు వ్రాసిన వ్యాసములు రెండు నుత్తమము లని పరీక్షకులు నిర్ణయించినందున వారిద్దఱకును జెఱి రు 100 లు బహుమానము నిచ్చుటకు నిశ్చయింపఁబడినది.

మఱియు, "నాంధ్రభాషావైద్యగ్రంథవాఙ్మయ" మెప్పటి నుండి యారంభము, ఏయేవి పరివర్తితగ్రంథములు, ఏయేవి స్వతంత్రగ్రంథములు అను విషయములం గూర్చి వ్యాసము వ్రాసినవారికి బంగారు పతక మిచ్చెద మని అఖిలభారత వర్షీయ సప్తమాయుర్వేద సమ్మేళనమువారు ప్రకటించి, యాబహుమానద్రవ్యమును బరిషత్తువారిం గోరియున్నందున బరిషత్తువారట్లె యంగీకరించి రు 50 లిచ్చిరి. ఈ బహుమానము చెన్నపుర్యాయుర్వేద కళాశాలా విద్యార్థియు, గోదావరిమండలములోని విశ్వేశ్వరరాయపుర నివాసియు నగు బ్ర॥ మల్లాది రామమూర్తిశాస్త్రిగారికి వచ్చినది.

— * ఆయవ్యయములు. * —

గతసంవత్సరమున వచ్చిన సర్వాయము రు 11663—15—6. వ్యయము రు 11621—10—3. ఉద్ధారకులవలన రు 5000 ను, పోషకులవలన రు 3000 ను వచ్చునని సంవత్సరారంభమున నూహించితిమి గాని యటు రాలేదు. ఉద్ధారకు (Patrons) లెవరు నీ సంవత్సరమునఁ జేరియుండలేదు, పోషకులలోఁ గొంద ఱింత

దనుక నేమాత్రము నీయ లేదని చెప్పవలసివచ్చినందుకుఁ జింతిల్లుచున్నారము. పరిషత్తున కిప్పటికి కై దేఁడులయినది. ఈయేఁడయినఁ బోషకులును యావజ్జీవ సభ్యులును దమతమ చందాల నిశ్శేషముగ నిచ్చివేయుదు రని నమ్ముచున్నారము.

వ్యయము సంవత్సరారంభమున ననుకొనిన దానికంటె నన్ని విషయములయందును దక్కువగనే యైనది. భారతముద్రణము క్రిందను, ఆంధ్రవాఙ్మయ చరిత్రముక్రిందను నేమియు వ్యయపడలేదు. భారతసంబంధమగువ్యయము వచ్చు సంవత్సరపు లెక్కలలోఁ గనఁబడును. తక్కిన విషయములలో ననుకొనినంతే వ్యయ మక్కఱలేకపోయినది.

ఆయవ్యయముల వివరము క్రిందిపట్టికలలోఁ జూడఁ దగును.

ఆంధ్రసాహిత్యపరిషత్తువారి గతసంవత్సరపు జమ ఖర్చు నిల్వలెక్క.

(ది. 2-4-1916. వ తేదినాఁటికి)

		రూ.	అ.	పై.	రూ.	అ.	పై.
పరిషత్తువారి జనరల్ ఫండు,—							
ఆదాయము చందాలు:—పత్రికలు	..	6	0	0			
సాధారణ సభ్యులచందాలు	..	6	0	0			
వసూలైనబాకీలు లెక్కలలో చేరనివి వి. వ. లు	...	8	5	0			
					20	5	0
పరిషత్తుఫండునిల్వ	...	68,816	9	4			
హాలుసాలునిల్వ ఆదాయము	...	3,113	6	8			
					72,290	0	0
నిధులఫండు:—							
గతసాలాఖరునకు నిల్వ	.	2,000	0	0			
హాలుసాలు జమ	...	4,302	13	0			
					6,302	13	0
మొత్తము.	...				78,613	2	0

ఖర్చు.

		రూ.	అ.	పై	రూ.	అ.	పై
పరిషత్తువారి జనరల్ ఫండు :—							
3½% గవర్నమెంటు పత్రములు ...		10,000	0	0			
మద్రాసుబ్యాంకిలో ఫిక్సడ్ డిపాజిట్టు ...		7,546	3	0			
మద్రాసుబ్యాంకిలో నిల్వ ...		1,277	14	5			
ఆఫీసుమేనేజరునొద్ద నిల్వ ...		80	5	9			
					18,904	7	2
వసూలు కావలసిన చందాలు ...		5,733	8	0			
వసూలు కావలసిన వి. పీ. లు ...		8	5	0			
					5,741	13	0
కుర్చీలువగయిరా సామానులు (అసలు) ...		483	8	0			
గతసాలాఖరునకు మినహా	41-8-0						
హాలుసాలుకు మినహా	48-5-0						
		89	13	0	393	11	0
కాకితములు నిల్వ ..		142	11	0			
పత్రికలునిల్వ (25% మినహాయింపగా) ...		660	12	0			
పుస్తకములనిల్వ ...		837	4	0	1,640	11	0
పుస్తకభాండాగారము :—							
గతసాలాఖరున నిల్వ	878-8-0						
హాలుసాలునఖర్చు	96-13-0						
డిటో ఉచితముగానిచ్చినవి	31 0 6						
గతసాలాఖరునకు మినహా	163 2-0	1,006	5	6			
హాలుసాలునకు మినహా	100-10-2	263	12	2			
					742	9	4
తాటియాకు పుస్తకములు :—							
గతసాలాఖరునకు ...		12,283	8	0			
హాలుసాలునకు వచ్చినవి ...		4,698	0	0			
					46,981	8	0
పరిషత్తు నిఘంటు :—							
భారతానుక్రమణిక వ్రాయుటకు ...		1,101	14	0			
పుస్తకభాండాగారమునకు ...		127	8	0			
జీతములువగయిరా యితరఖర్చులు ...		2,979	0	6			
					4,208	6	6
మొత్తము. ...					78,613	2	0

పైనఁ దెలుపఁబడిన ఖర్చు నిల్వ లెక్కను ఆంధ్రసాహిత్యపరిషత్తువారి రాక్షససంవత్సరపు లెక్కలతో తనఖీచేసి సరియైనట్లు తెల్పుచున్నాను.

మద్రాసు 10-4-16

వి. నరసింహం, ఆడిటరు.

పురాణం నాగభూషణం.
నెమలి పట్టాభిరామరావు. } కార్యదర్శులు.
ఆచంట లక్ష్మీపతి.

II.

ఆంధ్రసాహిత్యపరిషత్తువారి రాక్షసనంవత్సరము

ఆయవ్యయముల లెక్క.

ఆయము.

			రూ.	అ	పై	రూ.	అ.	పై
సభ్యుల చందాలు		...	1,101	0	0			
పత్రిక చందాలు		...	320	0	0			
						1,424	0	0
పత్రికల విక్రయము		...	62	0	0			
పత్రికలనిల్వ		...	881	0	0			
						943	0	0
పుస్తకముల విక్రయము		...	26	2	0			
డిటో నిల్వ :—								
244 విప్రనారాయణచరిత్రలు (బైండువి)	122-0-0							
247 జైమినిభారతములు (బైండువి)	185-4-0							
300 బైండుకావలసిన విప్రనారాయణచరిత్రలు	96 0-0							
700 డిటో జైమినిభారతములు	434-0-0		837	4	0			
						863	6	0
బ్యాంకివడ్డీలు		...	642	1	7			
వి. పి. పోస్టేజీలు		...	28	4	0			
ప్యాకేజీలుఅమ్మకము		...	0	10	0			
ఇంటిబాడుగలు		...	78	0	0			
						749	2	7
ఉచితముగావచ్చిన పుస్తకములు		...	31	0	6			
డిటో తాటియాకుపుస్తకములు		...	4,698	0	0			
						4,729	0	6
మొత్తము		...				8,708	9	1

	రూ.	అ.	పై.	రూ.	అ.	పై.
జీతములు ...	1,178	6	0			
ప్రయాణపుబత్తా ...	12	1	0			
ఆడిటుఫీజు ...	50	0	0			
ఆఫీసుబాడుగ ...	300	0	0			
కాగితములు కలములు వగైరా ...	50	14	0			
చిల్లరయచ్చుకూలి ...	110	13	1			
ప్రకటనలకు ...	15	0	0			
పోస్టేజి ..	52	9	5			
తంతులు, రిజిష్ట్రేషను వగైరా ...	12	3	0			
పుస్తక బైండింగు ..	17	6	0			
సప్తమాయుర్వేద సమ్మేళనమునకు విరాళము ..	50	0	0			
బ్యాంకుఖర్చులు ...	1	13	6			
చిల్లరవ్యయములు ...	49	4	6			
				1 900	6	6
పుస్తకభాండాగారమునకు ట్రావిలింగు ఏజెంట్లు ...	705	9	0			
డిటో చిల్లరవ్యయములు ...	73	0	5			
పుస్తకప్రకటనము ...	305	3	4			
				1,083	12	9
పత్రికకు :—కాగితములు ...	297	7	0			
ఇతరఖర్చులు ...	443	3	0			
				740	10	0
మినహాయింపులు :—						
చందాలు ...	466	0	0			
కుర్చీలువగైరాసామానులు ..	48	5	0			
పత్రికలు ...	220	4	0			
పుస్తకభాండాగారము ...	100	10	2			
				835	3	2
పుస్తకములు వ్రాయుటకు అడ్వాన్సు జమాఖర్చు ..				8	13	0
గతసాలు వి. పి. బాకీలు మినహా ...				14	0	0
గతసాలు పత్రికలునిల్వ మినహా ...				682	5	0
హాలుసాలుకునిల్వ ఆదాయము ...				3,443	6	8
మొత్తము ...				8,708	9	1

మద్రాసు 10-4-16

నరసింహం, ఆడిటరు.

పురాణం నాగభూషణం.
నెమలి పట్టాభిరామరావు. కార్యదర్శులు.
ఆచంట లక్ష్మీపతి.

III.

ఆంధ్రసాహిత్యపరిషత్తుయొక్క రాక్షసనామసంవత్సరము జమాఖర్చులు తెలిపెడు స్టేటుమెంటు.

జమ.

		రూ.	అ.	పై	రూ.	అ.	పై
చందాలు :—							
యావజ్జీవసభ్యులు	...	125	0	0			
సాధారణసభ్యులు	...	475	0	0			
పత్రికచందాలు	...	183	8	0			
					783	8	0
పత్రికలవిక్రయము	...	62	0	0			
పుస్తకములవిక్రయములు	...	26	2	0			
					88	2	0
బ్యాంకినుండితీసికొన్నది	...	5,696	10	6			
బ్యాంకివడ్డీలు	...	642	4	7			
					6,338	15	1
వి. పి. పోస్టేజి జమ	...				28	4	0
పుస్తకములు వ్రాయించుటకు అడ్వాన్సు	...				43	11	5
ప్యాకేజీల అమ్మకము	...				0	10	0
నిఘంటువిరాళము	...				4,302	13	0
ఇంటిబాడుగవసూలు	...				78	0	0
జమ మొత్తం	...				11,663	15	6
సంవత్సరాదిని నిల్వ	...				38	0	6
మొత్తము	...				11,702	0	0

ఖర్చు.

		రూ.	అ.	పై	రూ.	అ.	పై
1. ఆఫీసు :—	...						
1. జీతములు	...	1,178	6	0			
2. ప్రయాణపుబత్తా	...	12	1	0			
3. ఆడిటరు ఫీజు	...	50	0	0			
4. ఆఫీసుబాడుగ	...	300	0	0			
5. కాగితములు కలములువగైరా	...	50	14	0			
6. చిల్లరయచ్చుకూలి	...	110	13	1			
7. ప్రకటనలకు	..	15	0	0			
8. పోస్టేజి	...	52	9	5			
9. తంతులు, రిజిష్ట్రేషను	...	12	3	0			
10. బుక్కుబైండు	...	17	6	0			
11. షష్ఠమాయుర్వేద సమ్మేళనము విరాళము	...	50	0	0			

ఖర్చు.—(continued)

12. బ్యాంకుఖర్చులు	...	1	13	6			
13. చిల్లరవ్యయములు	...	49	4	6			
14. బెంచీలు, కుర్చీలువగైరా సామానులు	...	88	0	0			
15. బ్యాంకుకు పంపించినది	...	5,934	10	7			
16. పుస్తకప్రకటనలు	...	305	3	4			
17. అడ్వాన్సులు	...	17	15	8			
					8, 246	4	1
2. పుస్తకభాండాగారము :—							
1. పుస్తకములు వ్రాయుటకు	...	34	8	9			
2. అచ్చుపుస్తకములు	...	96	13	0			
3. ట్రావెలెంగు ఏజంట్లు	...	705	9	0			
4. చిల్లరవ్యయములు	...	73	0	5			
					909	15	2
3. ప్రతికవ్యయము :—1. కాగితములు	...	186	12	0			
2. అచ్చుకూలి	...	298	8	0			
3. బ్లాకులు ప్రతిమలు	...	12	0	0			
4. పోస్టేజి	...	97	15	0			
5. వి. పి. పోస్టేజి	...	33	1	0			
6. చిల్లరవ్యయము	...	1	11	0			
					629	15	0
4. నిఘంటు వ్యయములు :—1. జీతములు	...	1,180	1	4			
2 ఇంటిబాడుగ	...	72	0	0			
3. చిల్లరవ్యయములు	...	164	8	2			
4. భారతానుక్రమణిక	...	290	0	0			
5 పుస్తకములకు	...	127	8	0			
6. పోస్టేజికి	...	1	6	6			
					1,835	8	0
మొత్తముఖర్చు	...				11,621	10	3
ఆఫీసులోనిల్వ	...				80	5	9
మొత్తము	...				11 702	0	0

మద్రాసు. 10-4-16.
జి. నరసింహం, ఆడిటరు.

పురాణం నాగభూషణం.
నెమలి పట్టాభిరామరావు. } కార్యదర్శులు.
ఆచంట లక్ష్మీపతి.

— * ఉపసంహారము. * —

ఆంధ్రవాఙ్మయవృక్ష మీకాలమున బహుశాఖాముఖముల నలుదిక్కులకు వ్యాపించుచున్న దనుటకు సందేహము లేదు. గద్యగ్రంథములు, నాటకములు మెండగుచున్నవి. ఆధునికశాస్త్రసంబంధము లైన గ్రంథములు గూడఁ గ్రమక్రమముగా బయలుదేఱుచున్నవి. ఇదివఱకుఁ దెనుఁగన్న నేవగించుకొను నాంగ్లేయ భాషావిశారదులు పలువు రాంధ్రమున నిపుడు గ్రంథరచనకుఁ గడంగుచున్నారు. ఇది యెంతయు సంతోషకరమైన విషయము.

ఇప్పు డిపుడు బయలువెడలుచున్న గ్రంథము లన్నియుఁ బ్రశస్తము లని కాని యన్నియుఁ బఠనయోగ్యము లని కాని చెప్ప వలను గాదు. కొన్నింటిలోఁ బ్రతిపాదింపఁబడిన విషయములు ప్రశంసనీయములు గావు. మఱి కొన్ని గ్రంథములు బహుభంగులఁ బ్రశస్తము లయినను భాషామర్యాదలఁ దఱచుగా నుల్లంఘించుటచే నప్రశస్తము లగుచున్నవి. భాషా మర్యాదలు సామాన్యములు, విశేషములు నని రెండువిధములు. వ్యాకరణశాస్త్రము సామాన్య మర్యాదల నిర్ణయించును; వానికి భిన్నము లయిన భాషాసాంప్రదాయములు గలవు. వీని కాంగ్లేయ భాషలో "ఇడియమ్సు" (Idioms) అని పేరు. ఈ సాంప్రదాయము లొక్కొక్క భాష కొక్కొక్క విధముగా నుండును. ఇవి వాక్యరచనా విశేషములు. వీనిని బాటించినఁ గాని రచన మింపుగను బ్రౌఢముగను రసవంతముగ నుండదు. పుష్పమునకుఁ బరిమళ మెట్లో యీసాంప్రదాయములు వాక్యరచన కట్లు. ఇప్పటి కొన్ని గ్రంథములలో నీ సాంప్రదాయములు పాటింపఁ బడకుండుట శోచ్యము. భాషాపరిచయము తక్కువయగుటయే దీనికిఁ గారణము. భారతాది సద్గ్రంథములఁ జక్కఁగాఁ జదివిన యెడల నిట్టి లోపంబు లుండవు. చదువఁ జాలనివారు తమగ్రంథముల నచ్చువేయించుటకుఁ బూర్వము పండితులచేఁ బరిష్కరింపించి కొనుట యుచితము. భవిష్యద్గ్రంథకర్త లీవిషయమయి తగిన యత్నము చేయుదురు గాక!

అనుబంధములు.

1 - వ యనుబంధము.

రాక్షస సంవత్సర పరిషత్పత్రికలోఁ బ్రకటింపఁబడిన వ్యాసముల శీర్షికలు, తత్కర్తలు.

1. పరిషత్పుస్తకభాండాగారము - మల్లాది సూర్యనారాయణశాస్త్రిగారు
2. ఆధునికాంధ్రభాషాప్రయోగము - కే. భాస్కరరావుగారు.
3. పరిషచ్చతుర్థవార్షికోత్సవసభావృత్తాంతము.
4. చంపూరామాయణము - ఋగ్వేదికవి వేంకటాచలపతికవి.
5. ఆనందనామసంవత్సర కార్యనివేదనము.
6. స్వవిషయము.
7. స్వాగతపద్యములు.
8. గ్రంథవిమర్శతత్త్వము - కూచి నరసింహముగారు, బి.ఏ.,
9. భారతీయరాజ్యాంగపద్ధతి - గుమ్మడూరి వేంకటరంగారావుగారు, ఎం.ఏ.,
10. తెలుఁగు - తెనుఁగు—ధమిడిపల్లి సీతారామయ్యపంతులుగారు.
11. చతుర్థవార్షికసభాప్రారంభోపన్యాసాదులు.
12. శాస్త్రపరిభాష. కూ. వేం సుబ్బరావుగారు, బి.ఏ.,
13. నాటకములు - కోలాచలము శ్రీనివాసరావుగారు.
14. కృతివిమర్శనము.
15. కర్ణాటరాజ్యకథాసారము జయంతి రామయ్యపంతులుగారు, బి.ఏ., బి.ఎల్.,
16 కరుణగీతము - జనమంచి వేంకటరామయ్యగారు.
17. మానసగీతము - తల్లాప్రెగడ సూర్యనారాయణరావుగారు.
18 భారతభాగవతములు - చింతలపల్లి నరసింహశాస్త్రిగారు.
19. భాసనాటకములు - కపిస్థళము కృష్ణమాచార్యులుగారు, బి.ఏ.,
20. నిజాంరాష్ట్రాంధ్రదేశస్థితి - చిపుకుల వేంకటాచలశాస్త్రిగారు.
21. రావూరి సంజీవరాయకవి - చిపుకుల అప్పయ్యశాస్త్రిగారు.
22. ప్రకృతి - చైతన్యము. వేలూరిచంద్రశేఖరముగారు
23. విప్రనారాయణచరిత్రము పీఠిక - జయంతి రామయ్యపంతులుగారు, బి ఏ., బి ఎల్.,
మల్లాది సూర్యనారాయణశాస్త్రిగారు.
24. స్వాగతోపన్యాసము - కోలాచలము శ్రీనివాసరావుగారు.
25. కర్మము - వేలూరు చంద్రశేఖరముగారు.
26. పోతనామాత్యస్మరణము-దూపాటి తిరుమలశేషాచార్యులుగారు, వేంకటరమణాచార్యులుగారు.
27. బాలవ్యాకరణము - వఝ్ఝల చినసీతారామస్వామిశాస్త్రిగారు.
28. ఆర్యులు, వారినాగరికతాదినివేశనము - కోలాచలము శ్రీనివాసరావుగారు.
29. సంకల్పసోపానములు - బాలాంత్రపు వేంకటరావుగారు.

30 బద్దిగదేవరాజు - జయంతి రామయ్యపంతులుగారు, బి.ఏ. బి.ఎల్.
31. ప్రేమాంజలి - బాలాంత్రపు వేంకటరావుగారు.
32. అలంకారతత్త్వవిచారము - నర్శుల చినసీతారామస్వామి శాస్త్రి
33 విజ్ఞాపనము.
34. శ్రీకృష్ణభారతము
35. అర్థశాస్త్రము - కోడూరి కుమారస్వామిగారు, బి ఏ , బి ఎల్.,
36 కృతివిమర్శనము.
37 ఆంధ్రవాఙ్మయమున నాచనసోమనాథున కీయఁదగిన స్థానము రాళ్లపల్లి అనంతకృష్ణశర్మగారు.
38. బమ్మెరపోతరాజు - జయంతి రామయ్యపంతులుగారు, బి ఏ , బి ఎల్
39. విశ్వరూపస్తవము—నడ్డాగి సుబ్బరాయఁడుగారు
40 బాలవ్యాకరణము. నర్శుల చినసీతారామస్వామిశాస్త్రిగారు

2-వ యనుబంధము. (గ్రంథముల నిచ్చినవారు)

1. పం. మల్లయ్యగారు, నందిగామ.
2. అవధానుల లక్ష్మీనారాయణగారు, మాగల్లు.
3. వేంకటేశ్వరరావుగారు, రాయపట్టణము
4. గుడిమెట్ట తిరుమలరావుగారు, గుడిమెట్ట
5 గుడిమెట్ల - శ్రీరాములుగారు, సుంకా రామయ్యగారు - రామన్నపేట
6. రామచంద్రయ్యగారు, కూనాయపాలెము
7. కంకిపాటి అనంతరామయ్యగారు, అనగళ్లపాడు.
8. కే రాఘవరావుగారు, కంచనవెర్ల
9. మేడికొండూరు లక్ష్మీనారాయణగారు, జుజ్జూరు.
10. మంగలసుబ్బయ్య - జుజ్జూరు.
11. అయ్యదేవరవారు, నందిగామ
12 వి రామచంద్రరావుగారు, నందిగామ
13. ఆ లక్ష్మీనరసయ్యగారు, పల్లగిరి
14. అవధానుల వేంకటరామారావుగారు, మాగల్లు
15 ముదివర్తి చక్రా[illegible]ర్యులుగారు మాగల్లు
16. ముదివర్తి చక్ర[illegible]ర్యులుగారు, సోమవరము.
17. వాసిరెడ్డి సు[illegible]య్యగారు, జొన్నలగడ్డ.
18. కంకిపాటి అనంతరామయ్యగారు, దాచవరము.
19. కుమ్మరకుంట వేంకటాచార్యులుగారు, రేమిడిచెర్ల.
20. చల్లా సూర్యనారాయణగారు, అల్లూరు
21. వేంకటాచార్యులుగారు, అనంతవరము.
22. నిమ్మరాజు వేంకటరాయఁడుగారు, అనంతవరము.
23. నరసింహాచార్యులుగారు, మార్టూరు
24. గర్నెపూడి వేంకటాచలముగారు, మార్టూరు.
25. దమ్మళం వేంకట హనుమంతరావుగారు, గన్నవరము.
26. ఉప్పలపాటి కొండలరాయఁడుగారు, కోనంకి
27 ఉప్పలపాటి సీనయ్యగారు, కోనంకి.
28. ఉప్పలపాటి సుబ్బయ్యగారు, కోనంకి
29. శ్రీమదద్దంకి తిరుమలదేశికాచార్యులయ్యవార్లంగారు, దరిశి.

30. గణపవరపు వేంకట కృష్ణయ్యగారు, వలపర్ల

31. వారణాసి వేంకటప్పయ్యగారు, అద్దంకి.

32. కురుచేడు వేంకట సుబ్బయ్యగారు, అద్దంకి.

33. గొడుగుల సుబ్బయ్యగారు, కొప్పర్తి.

34. పాలపర్తి నరసింహముగారు, పాలపర్తి.

35. ఉన్నవ వేంకట సుబ్బయ్యగారు, ఉన్నవ.

36. యామర్తి సుబ్బరావుగారు } గారపాడు
సదాశివయ్యగారు. } యామర్తి, చెమళ్లమూడి.

37. తిరునగరు లక్ష్మణపెరుమాళ్లుగారు, కాజ.

38 మేడూరు నరసింహాచార్యులుగారు, కాజ

39. గోలి వెంకయ్యగారు, కాజ.

40 ముదిపర్తి అప్పలాచార్యులుగారు, ఎనమదల.

41. నిమ్మరాజు వేంకులయ్యగారు, ఎనమదల.

42. చింతగుంట చెన్నయ్యగారు, నూపరాజుపల్లె.

43. దొడ్డా సుబ్రహ్మణ్యంగారు, పరుచూరు.

44. వింజమూరి సాంబయ్యగారు, పరుచూరు

45. దోనెపూడి వేంకటరమణయ్యగారు, మురికిపూడి.

46. దోనెపూడి సీతయ్యగారు ఉప్పుమాగులూరు

47 గూడె శంకరయ్యగారు, ఉప్పుమాగులూరు.

48. సాగి సుబ్రహ్మణ్యముగారు, కుంకలగుంట.

49 ఏలెం నరసింహముగారు గుడిపాడు

50. హనుమంతరావుగారు, గుడిపాడు

51. గుడిపల్లి అప్పయ్యగారు, పరగటిచెల్లి

52. అయ్యంభట్టుగారు, గోవిందపురము.

53. రాయసం వీరభద్రయ్యగారు, రంగనాయకులుగారు, గోవిందపురము.

54. చేపలమడుగు వెంకయ్యగారు, కమ్మవారిపాలెము.

55. చంద్రకొండయ్యగారు, మద్దిరాల.

56. పంచాంగము కృష్ణమాచార్యులుగారు, మద్దిరాల.

57. మానెంపాటి నరసయ్యగారు, మద్దిరాల.

58. పొట్టి శ్రీరాములుగారు, చిలకలూరిపేట

59. గబ్బిటి రామకృష్ణయ్యగారు, చిలుకలూరిపేట

60. కావిలికొలను సుబ్బరావుగారు, చెన్నపట్టణము

61. వి. వి. సుబ్బరామయ్యసెట్టిగారు, చెన్నపట్టణము

62. వెంపటి కుటుంబయ్యశాస్త్రిగారు, చెన్నపురము.

63. అత్తిలి చినవెంకన్నగారు.

64. అత్తిలి విజయ జనార్దనాచార్యులుగారు జేగురుపాడు, గోదావరిజిల్లా.

ఆంధ్రప్రచారిణీగ్రంథమాల.

నిడదవోలు, కృష్ణాజిల్లా.

ఆంధ్రప్రచారిణీగ్రంథనిలయము.

నిడదవోలు, కృష్ణాజిల్లా.

ఇందు రెండుమాసముల కొకనవలచొప్పున వెలువడుచుండును. డెమ్మిసైజున నూఱుపేజీల కారణాలచొప్పున పోస్టేజిమేమే భరించి చందాదారులకును, పోస్టేజిగాక యితరులకు 0-8-0లు చొప్పున నిచ్చెదము. ఎన్నివందల పేజీలనవలయైన ఒకరూపాయికి మించియుండదు ప్రవేశరుసుముగా 0-2-0లు ఈయవలయును అన్నియు క్యాలికోబయిండుగల చక్కని నవలలు.

వెలువడిన నవలలు.

		చందాదారులకు		ఇతరులకు	
* దుర్గేశనందని	...	0	12	1	0
* వసుమతీవసంతము	...	1	0	1	8
లలితచంద్రహాసము	...	0	10	0	14
* మృణ్మయి	...	1	0	1	5
* సీతారామ	...	1	0	1	8
* సూర్జహాను	...	1	0	1	8
రాజసింహ	...	1	0	1	8
మాధవీలత	...	1	0	1	5
మృణాలిని	...	1	0	[illegible]	5
మనోరమ	...	1	0	1	5
దురదృష్టవంతులు	...	[illegible]	[illegible]	1	8
విషవృక్షము		[illegible]	0	1	5
ప్రమదావనము		1	0	1	5
వంగవిజేత	...	1	0	1	5
సౌకాధింగిము	...	1	0	1	8
నవాబునందిని	...	1	0	1	8
పృథప్రతిజ్ఞ	.	1	0	1	8

* ఈగ్రంథములైదును, హైస్కూళ్లలోని 4, 5, 6, ఫారములకు పఠనగ్రంథములు (Text Books)గా, టెక్స్టుబుక్కు కమిటీవారిచే నామోదింపఁబడినవి

N. B. వసుమతీవసంతము 1916 సంవత్సరము పరీక్షకు ఇంటరుమీడియేటు క్లాసునకు టెక్స్టుబుక్కుగా యూనివర్సిటీవారిచే నిర్ణయింపఁబడినది.

అనుబంధగ్రంథమాల.

అతిమనోహరంబులును, రసవంతములును, నీతిదాయకములును నగుచిన్ని చిన్నినవలలను ముద్రించి మా యాంధ్రప్రచారిణీ గ్రంథమాలిక కనుబంధములుగాఁ బ్రకటించుచున్నాము. ఈ నవలలన్నిటిని జనసామాన్యమునకంతకు నందుబాటుగానుండునట్లు స్వల్పమూల్యమునకుఁ బంపుచున్నాము. ఇందును మాచందాదారుల కితరులకిచ్చు వెలకంటె తగ్గించి యిచ్చుచున్నాము.

		చందాదారులకు		ఇతరులకు	
		అ.	ప.	అ.	ప.
రాధారాణి	...	4	0	4	0
యుగళాంగుళీయకము	...	3	0	3	0
రాజభక్తి	...	2	0	3	0
లీల	...	3	0	4	0
సాధన	...	5	0	7	0
ఇందిర	...	3	0	4	0
హారావళి	...	3	0	4	0
ప్రభావతి	...	2	0	3	0
మాలతి	...	1	6	2	0
కమలాకాంతుఁడు	...	1	6	2	0
పరిమళ	...	6	0	8	0
రజని	...	6	0	8	0
నీరద	...	5	0	7	0
సీతావనవాసము	...	5	0	7	0
ఉన్మాదిని	...	3	0	4	0
సంతాపకుఁడు	...	4	0	5	0
ఆరణ్యక	..	6	0	8	0
వియోగిని	...	3	0	4	0
కృష్ణకాంతునిమరణశాసనము.		6	0	8	0
అమృతపులినము	...	6	0	8	0
వ్యాఘ్రాచార్య బృహల్లాంగూలము	...	2	0	2	0
ఉన్మత్త	...	2	0	2	6
చంద్రసేనుఁడు	...	3	0	4	0

ఆంధ్రసాహిత్యపరిషత్తు, చెన్నపురి.

ప్రతిష్ఠాపకులు :—

శ్రీపిఠాపురమురాజాగారగు శ్రీరాజా రావువేంకటకుమారమహీపతి సూర్యారావు బహద్దరుగారు.

శ్రీవేంకటగిరిరాజాగారగు మహారాజా సర్-వెలుగోటి శ్రీరాజగోపాల కృష్ణయాచేంద్రబహద్దరుగారు, జి. సి. ఐ. ఇ., పంచహజారీమన్సబ్దార్.

అగ్రాసనాధిపతి:—

శ్రీ॥ పానుగంటి రామారాయణింగారు, ఎం.ఏ.

కార్యనిర్వాహకాధ్యక్షుఁడు.

మ-రా రా-శ్రీ జయంతి రామయ్యపంతులుగారు, బి.ఏ., బి.ఎల్.

కార్యదర్శులు.

మ-రా-రా-శ్రీ పురాణం నాగభూషణంపంతులుగారు, ఎం.ఏ., బి.ఎల్.

,, ఆచంట లక్ష్మీపతిగారు, బి.ఏ., ఎం.బి., సి.ఎమ్.

,, నెమలి పట్టాభిరామారావు పంతులుగారు, బి.ఏ.

కోశాధ్యక్షులు (ట్రస్టీలు)

దివాన్ బహదూర్ కంచి కృష్ణస్వామిరావుగారు, సి. ఐ. ఇ.

రావుబహదూర్ పిట్టి త్యాగరాయ సెట్టిగారు, బి.ఏ.

కార్యస్థానము.

12 అరుణాచలనాయక వీధి, చింతాద్రిపేట.

చందానిర్ణయ

పరిషదుద్దేశము :—ఆంధ్రశబ్దములకు స[illegible]తికము [illegible]వు గచిం చుట, తెలుఁగుభాషకితరభాషలతోఁగల సంబంధమును [illegible]మును నిర్మించ శాస్త్రిమును రచించుట. ఆంధ్రదేశపూర్వవృత్తాంతమును బ్రమాణ[illegible]పించుట, లక్షణ శాస్త్రిపారిభాషికపదముల నిర్ణయించుట, నూతనగ్రంథరచనకు సాహా[illegible]ట, భాషావిషయ ములఁ జర్చించుటకుఁ బత్త్రిక నొకదానిని బ్రకటించుట, సమగ్ర [illegible] [illegible]ండాగారము నేర్పఱ చుట, ఇత్యాది విధముల నాంధ్రవాఙ్మయాభివృద్ధికై యత్నించుట, పరిషత్తుయొక్క యుద్దేశము.

1. ఉద్ధారకులకు రు. 5000.
2. పోషకులకు ,, 1000.
3. యావజ్జీవసభ్యులకు ,, 100.
4. సాధారణసభ్యులకు సంవత్సరమునకు ,, 6.

పరిషత్సభ్యులు పత్త్రికకు వేఱుగాఁ జందా నియ్యవక్కఱలేదు.

సభ్యులు కాఁగోరువారు కార్యదర్శుల పేరవ్రాసి పరిషన్నిబంధనలఁ దెప్పించుకొనవచ్చును.

శ్రీనివాస వరదాచారి ముద్రాక్షరశాలయందు ముద్రింపఁబడి చెన్నపురి 12 అరుణాచల నాయక వీధి, చింతాద్రిపేట, ఆంధ్రసాహిత్యపరిషత్కార్యస్థానమునఁ బ్రచురింపఁబడియెను.